2nd pages11.qxd 5/7/2025 7:36 PM Page 1

Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered
with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 188 విశాఖపట్నం, 8 మే 2025 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విలేఖరులు కావలెను
రాజమండ్రి, చాగల్లు,
నిడదవోలు,
దేవరపల్లి మండలాలకు
విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 9100986584, 9553574250



# ఆపరేషన్ సిందూర్..

# ఇదీ భారత్ పవర్



## క్యాబినెట్ సమావేశంలో ప్రధాన మంత్రి హర్షం

## రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో మోదీ భేటీ

**దిల్లీ:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. ఆపరేషన్ సిందూర్‌తో పాక్ భూభాగంలో మన బలగాలు విజయవంతంగా దాడులు చేపట్టాయి. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ స్ట్రైక్స్ గురించి ప్రధాని మోదీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలిసింది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా ఆపరేషన్ సిందూర్‌ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో



ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారు.

ఇదిలా ఉంటే.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ...(మిగతా 2లో)

## ఇది అత్యంత బలమైన 'ఆపరేషన్'



దిల్లీ: భారత్ గతంలో జరిపిన మెరుపుదాడుల కంటే తాజాగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' పూర్తిగా భిన్నమైనది. 2016లో ఉరి ఉదంతం తరువాత నిర్వహించిన మెరుపుదాడులు, 2019లో ...(మిగతా 2లో)

## 9 ఉగ్రవాద శిక్షణ శిబిరాలపై ఏక కాలంలో దాడులు



**దిల్లీ:** ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకు పడిరది. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ బుధవారం ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడిరచారు. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో పూంచ్ దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు ...(మిగతా 2లో)

## మసూద్ అజర్ ఫ్యామిలీ ఖతం..


- 90 మంది ఉగ్రవాదులు హతం?



**దిల్లీ:** ఉగ్రవాదుల స్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ బుధవారం అర్ధరాత్రి చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దాయాది పాకిస్థాన్‌కు భయం పుట్టిస్తోంది. ప్రధానంగా జైషే మహ్మద్, లష్కరే తోయిబా ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకొని వాటిని కూల్చివేసింది. విజయవంతంగా జరిపిన ఈ 'ఆపరేషన్ సిందూర్'లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు చావు దెబ్బ తగిలినట్లు సమాచారం. జైషే ముఠాకు చెందిన ఓ స్థావరంపై జరిగిన దాడిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఇందులో 10 మంది మసూద్ కుటుంబసభ్యులేనని ...(మిగతా 2లో)

# సజావుగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

## అధికారులకు జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశం



**విశాఖపట్నం, విశాఖ సమాచారం :** జిల్లాలో ఈ నెల 19 నుండి 28వ తేదీ వరకు జరగబోవు పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు, 12వ తేది నుండి 17వ తేదీ వరకు జరగబోవు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పరీక్షల నిర్వహణపై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు ...(మిగతా 2లో)

## భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ

# దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్



**విశాఖసమాచారం నెట్‌వర్క్:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగుమంటున్నాయి. మరోపక్క.. ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తాము దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు ...(మిగతా 2లో)



## ఎవరి వద్ద ఎన్ని ఆయుధాలు.. ఎంత సైన్యం?

భారత్, పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి

- వివరాలు 8లో

## అమాయకుల ప్రాణాలు తీసిన వారిని మట్టుబెట్టాం

2 లో

# ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంలో చుక్కెదురు

## ఓఎంసీ కేసు వ్యవహారం



**దిల్లీ:** ఓఎంసీ కేసులో ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు తీర్పును సర్వోన్నత న్యాయస్థానం పూర్తిగా పక్కన పెట్టింది. 3 నెలల్లో మరోసారి విచారణ జరపాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా మరోసారి విచారణ చేపట్టాలని స్పష్టం చేసింది. 2022లో హైకోర్టు శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేసిన విషయం తెలిసిందే. ఆ డిశ్చార్జ్ పిటిషన్‌పై హైకోర్టు నిర్ణయాన్ని తాజాగా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితులకు మంగళవారం హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టు శిక్ష విధించిన విషయం తెలిసిందే. ప్రధాన నిందితులైన గాలి జనార్దనరెడ్డితో పాటు బి.వి.శ్రీనివాసరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ...(మిగతా 2లో)

## మధ్యతరగతి ప్రజల కోసం

# బడ్జెట్ అపార్ట్‌మెంట్లు



## వీఎంఆర్డీఏ ఛైర్మన్ వెల్లడి

**విశాఖపట్నం, విశాఖ సమాచారం:** విశాఖనగర పరిసర ప్రాంత మధ్య తరగతి ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు విశాఖ నగర పరిధిలో బడ్జెట్ హౌసింగ్ అపార్ట్‌మెంట్లు నిర్మించ తలపెట్టామని వీఎంఆర్డీఏ ఛైర్మన్ మానం ప్రణవ గోపాల్, కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ బుధవారం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలో సొంతింటి కల నెరవేర్చుకోవడం కోసం మధ్య తరగతి ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని తాము నగర పరిధిలో అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రజల ఆసక్తి, వారి ప్రధాన్యాలు, అవసరాలను తెలుసు కునేందుకు సమగ్ర సర్వేను నిర్వహించదలిచామన్నారు. వారి నుంచి సేకరించిన సూచనలు, సలహాలను సమగ్రంగా పరిశీలించి వాటికి అనుగుణంగా తాము అవసరమైన ప్రణాళికలు వేసుకుంటామన్నారు. దీని కోసం ఒక నియమితమైన క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రకటన బోర్డులను నగరంలో జన రద్దీ గల ప్రాంతాల్లో ప్రదర్శిస్తామన్నారు. ...(మిగతా 2లో)



# కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు..

## 26 మంది మావోయిస్టులు మృతి

**చర్ల:** తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ మేరకు అధికార వర్గాలు వెల్లడిరచాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

### అల్లూరి జిల్లాలో నలుగురు మృతి

మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

2nd pages11.qxd 5/7/2025 7:36 PM Page 2



# 'అమాయకుల ప్రాణాలు తీసిన వారిని మట్టుబెట్టాం'



**న్యూఢిల్లీ:** అమాయకుల ప్రాణాలు తీసిన వారిని ఆపరేషన్ సింధూర్ తో మట్టుబెట్టామని కేంద్ర రక్షణశాఖమంత్రి రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ తో శత్రువుకు తగిన విధంగా బుద్ధి చెప్పామన్నారు. బుధవారం ప్రెస్ మీట్ లో మాట్లాడిన రాజ్ నాథ్ సింగ్.. 'రైట్ టు రెస్పాండ్ హక్కును వాడుకున్నాం. భారత సైనం తన సత్తాను చాటింది. అత్యంత కచ్చితత్వంతో కూడిన దాడులు చేశాం. పహల్గామ్ లో అమాయకుల ప్రాణాలు తీసిన వారు మూల్యం చెల్లించుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశ శత్రువులకు తగిన విధంగా బుద్ధి చెప్పాం. హనుమంతుడినే ఆదర్శంగా తీసుకున్నాం. భారత సైన్యం లక్ష్యం పాక్ పౌరులు కాదు.. ఉగ్రవాదుల స్థైర్యాన్ని దెబ్బతీశాం. ఆపరేషన్ సింధూర్ తో రికార్డు సృష్టించాం. పాక్ పౌరుల ప్రాణాలకు ముప్పు కలగకుండా ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం' అని ఆయన పేర్కొన్నారు.

# 13 న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

**విశాఖపట్టణం, విశాఖ సమాచారం:** జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన ఈనెల 13 న ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ ఛైర్పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి. సి హాలులో, జడ్పీ సమావేశ మందిరంలో ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని, సంబంధిత ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.00 గంటలకు, 3, 4వ స్థాయీ సంఘ సమావేశాలు 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, సంబంధించిన ప్రగతి నివేదికతో అధికారులు సమావేశాలకు హాజరుకావాలని కోరారు.

# పాక్ కాల్పుల్లో 15 మంది భారత పౌరులు మృతి

**ఢిల్లీ:** గత కొద్ది రోజులుగా సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌వోసీ) వెంట పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. పహల్గాం ఉగ్రదాడికి బదులుగా పాక్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మంగళవారం అర్ధరాత్రి దాటాక 'ఆపరేషన్ సిందూర్' పేరుతో మెరుపు దాడులు చేపట్టింది. దీంతో ఇవాళ కూడా పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 43 మంది గాయపడినట్లు భారత ఆర్మీ వెల్లడించింది. పూంఛ్, తంగ్ధర్ సెక్టార్లలో గత రాత్రి నుంచి పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ బలగాల కాల్పులకు పాల్పడుతోంది. మరోవైపు ఉగ్రస్థావరాలపై భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 70 మందికిపైగా ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తోంది. మొత్తం 9 ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడులు చేసింది. గత నెలలో విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై పహల్గాంలో ఉగ్రవాదాలు దాడి చేసి 26 మంది ప్రాణాలు తీశారు. అప్పట్నుంచే పాకిస్థాన్‌పై అన్ని వైపులా భారత్ ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడి చేసింది. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారంటూ భారత ప్రభుత్వంపై ప్రశంసలు వెల్లువెత్తాయి.

# సైనిక బలగాలకు కాంగ్రెస్ పూర్తి మద్దతు: మల్లికార్జున ఖర్గే



**ఢిల్లీ:** పహల్గాం దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర శిబిరాలపై భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను కాంగ్రెస్ పార్టీ స్వాగతించింది. ఈ విషయంలో తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. భారత్ చేపట్టిన దాడుల నేపథ్యంలో ఆ పార్టీ వర్కింగ్ కమిటీ బుధవారం అత్యవసరంగా సమావేశం అయ్యింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్, సచిన్ పైలట్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. అనంతరం పార్టీ నేతలు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ విలేకరులతో మాట్లాడారు. ఉగ్రవాద స్థావరాలపై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్న భారత సాయుధ దళాలను చూసి తాము గర్విస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడడానికి అన్ని స్థాయిల్లో ఐక్యంగా ఉండాలన్నారు. దేశ రక్షణ, ఐక్యత, స్వేచ్ఛను కాపాడటానికి తమ పార్టీ తరఫున సైనికులకు పూర్తి మద్దతు ఇస్తున్నామని వెల్లడించారు. సాయుధ దళాలకు కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని రాహుల్ గాంధీ కూడా ప్రకటించారు.

# 9 ఉగ్రవాద శిక్షణ శిబిరాలపై ఏకకాలంలో దాడులు

(మొదటి పేజీ తరువాయి)

శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు.

అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్. గుల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి – పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు ట్రైనింగ్ పొందినట్లు మాకు సమాచారం ఉంద్ది అని సోఫియా తెలిపారు.

# మసూద్ అజర్ ఫ్యామిలీ ఖతం..

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. బవహల్పూర్ లోని జైష్-ఎ-మహమ్మద్, మురిద్కే కేంద్రంగా ఉన్న లష్కర్-ఎ-తొయిబా క్యాంపులపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ జరిపిన దాడుల్లో దాదాపు 90 మంది ఉగ్రవాదులు హతమైనట్లుగా సమాచారం. ముఖ్యంగా బవహల్పూర్‌లోని జైష్-ఎ-మహమ్మద్ శిబిరాలు, సుభాన్ అల్లా కాంప్లెక్స్‌పై జరిపిన ఎయిర్ స్ట్రైక్‌లో ఆ సంస్థ చీఫ్ మసూద్ అజార్ కుటుంబ సభ్యులు 10 మందితో పాటు అనుచరులు మరణించినట్లు తెలుస్తోంది. మసూద్ అజార్ అక్క, బావ, మేనల్లుడు, అతడి భార్య కూడా ఉన్నట్లు సమాచారం.

# భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ దేశవ్యాప్తంగా మ్రాక్ డ్రిల్స్



(మొదటి పేజీ తరువాయి)

జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.


కంటోన్మెంట్, చమురుశుద్ధి కర్మాగారం లేదా అణుఇంధన కర్మాగారం ఉన్న ఒక్కో ప్రాంతాన్ని సివిల్ డిఫెన్స్ జిల్లాలుగా పరిగణిస్తారు. మాక్‌డ్రిల్ నిర్వహించే ప్రాంతాలను మూడు కేటగిరీలుగా విభజించారు. మొదటిదానిలో ఢిల్లీ, ముంబయి, సూరత్, వడోదర, చెన్నై, కల్పకం, నరోరా వంటివి ఉన్నాయి. రెండో విభాగంలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు ఉన్నాయి. మూడో విభాగంలో 45 జిల్లాలు ఉన్నాయి. గగనతల దాడులపై హెచ్చరించడం, అప్పటికప్పుడు బ్లాకౌట్ చేసే తీరును వివరించడం, ముఖ్యమైన వ్యవస్థల్ని శత్రువు కంటపడనీయకుండా చేయడం వంటివి మాక్‌డ్రిల్‌లో ఉంటాయి. తాజాగా సైరన్ మోగగానే పలు ప్రాంతాల్లో ప్రజలు రక్షణ కోసం సురక్షిత ప్రాంతాలకు వెళ్లారు. ఈ డ్రిల్స్‌ను 'ఆపరేషన్ అభ్యాస్' అని పిలుస్తున్నారు.

**తెలుగు రాష్ట్రాల్లో మోగిన సైరన్**

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్ సైరన్ మోగింది. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఏపీలోని విశాఖపట్నం, తిరుపతిలో మాక్ డ్రిల్ సైరన్ మోగడంతో డ్రిల్ మొదలు పెట్టింది డిఫెన్స్ బృందం. పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా ఈ డ్రిల్ లో పాల్గొన్నాయి. హైదరాబాద్ లోని సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్, మౌలాలి తోపాటు.. వైజాగ్ వన్ టౌన్ లోని క్వీన్ మేరీ స్కూల్ లో ఈ డ్రిల్స్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ డ్రిల్ కు ప్రజలు సహకరించాలని పోలీసులు, డిఫెన్స్ ఇదివరకే విజ్ఞప్తిచేసింది. తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లో కూడా డ్రిల్ సైరన్ మోగడంతో.. మాక్ డ్రిల్ మొదల్కెంది. యుద్ధ సమయంలో, అత్యవస సమయాల్లో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు . కాగ్ ఈ మాక్ డ్రిల్ లో డిఫెన్స్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాత్రి మధుకు రిమాండ్

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మూల్యాంకనం కుంభకోణం



**విజయవాడ, విశాఖ సమాచారం:** గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్‌సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ (ధాత్రి మధు)కు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం బుధవారం కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌కు మధుసూదన్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని, హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లుగా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది. వారిని పోలీసులు విచారించగా తాము జవాబు పత్రాలను కనీసం తెరిచి చూడలేదని, క్యామ్‌సైన్ యాజమాన్యం చెప్పిన మార్కులు మాత్రమే వాటిపై నమోదు చేశామని వెల్లడించారు. ఈ క్రమంలో హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్-10 పంచవటి కాలనీలోని క్యామ్‌సైన్ మీడియా కార్యాలయంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు అధికారులు.. మధుసూదన్‌ను సుదీర్ఘంగా విచారించారు. ఈ కుంభకోణంలో ఆయన ప్రమేయంపై కీలక సమాచారం రాబట్టారు. విచారణ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి అతడిని అరెస్టు చేశారు.

# ఇది అత్యంత బలమైన 'ఆపరేషన్'

(మొదటి పేజీ తరువాయి)

బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్ సహా గతంలో ఎన్నడూ ఇటువంటి దాడులు చేపట్టలేదు. సాంకేతికపరంగా ఈ ఆపరేషన్ అత్యంత బలమైనది.. ఖర్చుతో కూడుకున్నది. అంతేకాదు.. ఉగ్రవాదం విషయంలో గతంలో అనుసరించిన వైఖరి పూర్తిగా మారిపోయిందనే బలమైన సంకేతం పాక్‌కు వెళ్లింది. 'భారీ సంఖ్యలో ఉగ్రవాదులను హతమార్చడంతో.. టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌లు, వాటి హ్యాండ్లర్లకు తీవ్ర హెచ్చరికలు వెళ్లినట్లైంది. దీంతోపాటు భారత్ అవసరమైతే ముందస్తుగా దాడి చేయగలదని.. పాక్‌లోని ఏ లక్ష్యం తమకు దూరం కాదని చెప్పినట్లైంది. దీంతోపాటు ఉగ్రదాడులకు ప్రతిస్పందించడమంటే కేవలం శక్తినే చూపబోమని.. టెర్రరిస్టుల కార్యకలాపాలు, ఇతర వనరుల పునాదులను పెకలించేస్తామని ఈ దాడులతో పేర్కొంది. అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించే 24 ఆయుధాలను భారత్ వినియోగించింది. వీటిల్లో క్షిపణులు, బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లు ఉన్నాయి. మొత్తం తొమ్మిది ఉగ్రక్యాంప్‌లను ఏకకాలంలో ధ్వంసం చేశాయి. 70 నుంచి 90 మంది వరకు ఉగ్రవాదులు మరణించారు. మరో 60 మంది వరకు గాయపడ్డారు. ఈ దాడి కోసం భారత్ ఇంటెలిజెన్స్ అధికారులు ఉపగ్రహ చిత్రాలను, హ్యూమన్ ఇంటెలిజెన్స్, ఉగ్ర కమ్యూనికేషన్లను విశ్లేషించి.. జైషే మహమ్మద్, లష్కరే వినియోగించే కాంప్లెక్స్‌ను గుర్తించారు. వీటితోపాటు ఆ ఉగ్ర సంస్థల ఆయుధ డిపోలను, బ్రెయిన్ వాషింగ్, స్లీపర్ సెల్ ప్లానింగ్ కేంద్రాలను నిర్ధరించుకొన్నారు. ఇక సరిహద్దులకు అత్యంత సమీపంలో ఉన్న స్థావరాలపై మానవ రహిత విమానాలతో కొన్ని రోజులుగా నిఘా ఉంచారు. ఆయుధాల ఎంపికలో కూడా అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలు ఛేదించేవాటినే ఎంచుకొన్నారు. స్కాల్ప్ క్రూజ్ మిసైల్, హ్యామర్ గైడెడ్ బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లను ఎంచుకొన్నారు. దాదాపు 25 నిమిషాలపాటు జరిగిన ఈ ఆపరేషన్‌లో అంతర్జాతీయ సరిహద్దులకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని బవహల్పూర్ జైషే క్యాంప్ సహా పలు స్థావరాలను నేల మట్టం చేసింది. ఇక్కడ పాక్ ఆర్మీ రెజిమెంటల్ సెంటర్ కూడా ఉంది. పాకిస్థాన్‌లో అత్యంత శక్తిమంతమైన పంజాబ్ ప్రావిన్స్‌లోనే నాలుగు టెర్రర్ క్యాంప్‌లను నేలమట్టం చేశారు.

# ఆపరేషన్ సిందూర్ ఇదీ భారత్ పవర్

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ మాట్లాడారు.

**రాష్ట్రపతికి పరిస్థితిని వివరించిన ప్రధాని**

క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును ప్రధాని మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడిరది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు.

**రేపు అఖిలపక్ష భేటీ**

మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాలకైనా తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీలో చర్చించనున్నారు.

**అమిత్‌షా అత్యున్నతస్థాయి సమీక్ష**

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీకి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిరది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు వార్తలొస్తున్నాయి. బవహల్పూర్ (జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు తెలుస్తోంది.

# సజావుగా టెన్త్, ఇంటర్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

దిశా నిర్ధేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ, పబ్లిక్ థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో జరగనున్నందున, నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా, విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

**టెన్త్ పరీక్షలు**

ఈ నెల 19 నుంచి 28 వరకు జరగబోవు పదవ తరగతి పరీక్షలు ఉదయం 9-30గంటల నుండి 12-45 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. మొత్తం 4563 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లుగా కలెక్టర్ తెలిపారు. అందులో 3152 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 1411 నంది ప్రైవేట్ విద్యార్థులు. ఇందుకోసం 27 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. 27 మంది చీఫ్ సూపర్డెంట్లను, 27 మంది డిపార్ట్మెంట్ అధికారులను, నలుగురు రూట్ ఆఫీసర్లను, మరో నలుగురు అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను పరీక్షలు నిర్వహణ కోసం నియమించారు. పదవ తరగతి క్వశ్చన్ పేపర్స్ ప్రభుత్వ క్వీన్ మేరీ గర్ల్స్ హై స్కూల్ నుండి సెంటర్స్ కు పంపిణీ చేస్తారని కలెక్టర్ తెలిపారు.

**ఇంటర్ పరీక్షలు**

ఈ నెల 12 నుండి 17వ తేదీ వరకు జరగబోవు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణ ప్రతిరోజు ఉదయం 9-00 గంటల నుండి 12-00 గంటల వరకు మొదటి సంవత్సరం పరీక్షలు, అదేవిధంగా మధ్యాహ్నం 2-30 గంటల నుండి 5-30 గంటల వరకు రెండవ సంవత్సరం పరీక్షలను నిర్వహిస్తారు. ఇందుకోసం 66 సెంటర్లను ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పరీక్ష కేంద్రాల లో లైట్లు, టాయిలెట్స్, డెస్క్ లు, ఫర్నిచర్ ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్, వాచ్, ఎలక్ట్రానిక్ తదితర వస్తువులను అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో 200 మీటర్ల దూరంలో ఉన్న ఫోటో జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసి వేయించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర మందులతో పాటు ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, పోలీసు బందోబస్తు, ఫ్లయింగ్ స్క్వాడ్ విధివిధానాలు, ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలు తరలింపులు తదితర అంశాలపై ఆయా శాఖ అధికారులు దృష్టిని సారించాలన్నారు. పరీక్ష కేంద్రానికి హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయానికి చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా ఆయా రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు, జీవీఎంసీ , వైద్య ఆరోగ్య శాఖ, ఆర్టీసీ, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంలో చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. వేర్వేరు సెక్షన్ల కింద వేర్వేరుగా ఏడేళ్లు శిక్షలు పడినప్పటికీ ఏకకాలంలో అనుభవించాలని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు. ఇప్పటికే జైలులో అనుభవించిన శిక్షను మినహాయింపునిచ్చారు.

# మధ్యతరగతి ప్రజల కోసం బడ్జెట్ అపార్ట్‌మెంట్లు

(మొదటి పేజీ తరువాయి)

దీన్ని తమ వినియోగ దారులు స్కాన్ చేస్తే వారికి ఒక సర్వే అప్లికేషన్ వస్తుందని, దాన్ని వారు తమ అభిప్రాయాల మేరకు నింపి అప్‌లోడ్ చెయ్యాలన్నారు. వాటి ఆధారంగా తాము, తమ సిబ్బంది ఒక అవగాహనకు వచ్చి ఎంఐజీ బడ్జెట్ హౌసింగ్ అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి ప్రణాళికలు వేసుకుంటామన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించు కోవాలని కోరారు.

2nd pages11.qxd 5/7/2025 7:36 PM Page 3



## విశాఖ మేయర్ ను కలిసిన బిసి సంఘం నాయకులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావును జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో మాజీ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు, ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా బీసీ సంఘం తరపున బీసీ కులాలకు సంబంధించిన ప్రతినిధులు వినతి పత్రాలను మాజీ ఎమ్మెల్సీ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆధ్వర్యంలో మేయర్ కు అందించారు.

ఈ సందర్భంగా వెనుకబడిన కులాలలో ఉన్న వారికి జీవీఎంసీ తరపున అందాల్సిన ఆర్దిక మరియు సంక్షేమ పథకాలను సకాలంలో అందించాలని, జీవీఎంసీ తరపున సహాయ సహకారాలు అందించాలని వారు వినతిపత్రం ద్వారా మేయర్ ను కోరారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని వారి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, అలాగే జీవీఎంసీ తరుపున బీసీ సంక్షేమానికి సంబంధించి ఆర్థికపరమైన ప్రయోజనాలను మరియు సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడం జరుగుతుందని సంఘా నేతలకు మేయర్ హామీ ఇచ్చారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) టెండరు నెం. SANDT_LHS_RVLC_FOB

**పని పేరు:** వాల్తేరు డివిజన్ నందు RV లైనులో కూనేరు -గుమడ సెక్షన్ నందు కాపలా లెవెల్ క్రాసింగ్ నెం. RV-266 కి.మీ 368/11-13 వద్ద RV-267 కి.మీ 369/17-19 వద్ద బదులుగా పరిమిత ఎత్తు సబ్ వే నిర్మాణమునకు సంబంధించి సిగ్నల్ & టెలికాం పోర్షన్ పని (2) వాల్తేరు డివిజన్ నందు సింగపూర్ రోడ్-రాయగడ సెక్షన్ మధ్యన లెవెల్ క్రాసింగ్ నెం.244 (కి.మీ.330/20-22) వద్ద నున్న ట్రైన్ పాసింగ్ ప్రదేశములు వద్ద పరిమిత ఎత్తు సబ్ వే నిర్మాణమునకు సంబంధించి సిగ్నల్ & టెలికాం పోర్షన్ పని (3) వాల్తేరు డివిజన్ నందు RV లైనులో సింగపూర్ రోడ్ కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ప్లాట్ ఫారం నెం. 2 & 3 నుండి ప్లాట్ ఫారం నెం. 4 & 5నకు విస్తరించుటకు సంబంధించి సిగ్నల్ & టెలికాం పోర్షన్ పని (4) లైనులో ప్రస్తుతమున్న పైపు వంతెనలు (వంతెన నెం. 620 & 175) మరియు స్టోన్ స్లాబు వంతెన (వంతెన నెం.654) ORN 3 రేటింగ్‌నకు మెరుగుపరచుటకు వాటి స్థానంలో RCC బాక్సులు ఏర్పాటు ద్వారా వంతెనలు రీబిల్డింగ్/పటిష్టపరచుట మరియు 2 నెంబర్లు వంతెనలు (వంతెన నెం. 768 & 825) స్టోన్ స్లాబు వంతెనలు నుండి RCC బాక్సులుగా మార్చుటకు సంబంధించి సిగ్నల్ & టెలికాం పోర్షన్ పని (5) వాల్తేరు డివిజన్ నందు RV లైనులో సీతానగరం-బొబ్బిలి మధ్యన లెవెల్ క్రాసింగ్ నెం. RV-295 బదులుగా పరిమిత ఎత్తు సబ్ వే నిర్మాణమునకు సంబంధించి సిగ్నల్ & టెలికాం పోర్షన్ పని.

**ప్రకటిత విలువ:** ₹ 59,45,580.10, బయానా: ₹ 1,18,900/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు.

(2) టెండరు నెం. GOODSSHED_VNCW-KPL

**పని పేరు:** వాల్తేరు డివిజన్ యొక్క విశాఖపట్నం న్యూ గూడ్స్ కాంప్లెక్స్ (VNCW) గూడ్స్ షెడ్స్ వద్ద గూడ్స్ షెడ్ సదుపాయములు మెరుగుపరచుటకు సంబంధించి సిగ్నల్ & టెలికాం పోర్షన్ పని (2) వాల్తేరు డివిజన్ నందు కంటకాపల్లి (KPL) గూడ్స్ షెడ్ అప్ గ్రేడేషన్ చేయుటకు సంబంధించి సిగ్నల్ & టెలికాం పోర్షన్ పని.

**ప్రకటిత విలువ:** ₹ 24,34,042.20, బయానా: ₹ 48,700/-, పని పూర్తి చేయు కాలం: 6 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 12.05.2025 (రెండు వ.నెంబర్లుకు).

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 26.05.2025న 1500 గంటలకు (రెండు వ.నెంబర్లుకు).

ఈ టెండర్లుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్లు అందినచో తిరస్కరించబడతాయి.

ఇ-టెండరుకు డాక్యుమెంట్లతో పాటు పూర్తి సమాచారం మరియు సవరణ లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in నందు లభిస్తాయి.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు/ వాల్తేరు

PR-98/Q/25-26


# ‘ఆపరేషన్ సిందూర్’



## ఎవరీ సోఫియా, వ్యోమికా..?

భారత్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ‘ఆపరేషన్ సిందూర్’ గురించి జరిగిన మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా అధికారులు అందరి దృష్టిని ఆకర్షించారు.

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. పాక్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ బ్రీఫింగ్ ఇచ్చింది. భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళలు దాడుల వివరాలు వెల్లడించడం అందరి దృష్టినీ ఆకర్షించింది. ఇంత క్లిష్టమైన ఆపరేషన్ గురించి దేశ ప్రజలకు వెల్లడించిన వారిద్దరే.. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

ఎవరీ కర్నల్ సోఫియా ఖురేషి..?

గుజరాత్‌కు చెందిన సోఫియా బయోకెమిస్ట్రీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆమెకు పీస్ కీపర్‌గా అపార అనుభవం ఉంది. ఐరాసకు చెందిన పీస్ మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విధులు నిర్వర్తించారు. 2016లో పుణెలో జరిగిన ‘ఎక్సర్‌సైజ్ 18’ పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి చరిత్ర సృష్టించారు. అది మల్టీ నేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్. దానిలో 18 దేశాలు పాల్గొన్నాయి. అన్ని దేశాలు ఉన్నప్పటికీ.. ఒక్క భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించడం గమనార్హం. అప్పుడు బలగాలు శాంతి పరిరక్షక కార్యకలాపాలు, మందుపాతర తొలగింపుపై దృష్టిసారించాయి. 1990ల్లో సోఫియా సైన్యంలో చేరారు. ఆర్మీ సిగ్నల్ కార్ప్స్‌కు చెందిన సీజన్డ్ ఆఫీసర్. మూడు దశాబ్దాల ప్రయాణంలో ఆమె రాజీలేని వైఖరి ప్రదర్శించారు. తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ ఆమె పనితీరును ప్రశంసించారు కూడా.

వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్

చిన్నప్పుడే పైలట్ కావాలని కలలు కన్నారు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్. చదువుకునే రోజుల్లో ఎన్‌సీసీలో చేరారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసిన ఆమె.. తన కలకు తగ్గట్టుగా భారత వైమానిక దళంలోని హెలికాప్టర్ పైలట్‌గా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. తన కుటుంబం నుంచి భారత భద్రతా బలగాల్లో చేరిన తొలి వ్యక్తి ఆమే కావడం విశేషం. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఎత్తైన ప్రాంతాలతో పాటు అత్యంత సవాలుతో కూడిన ప్రాంతాల్లో చేతక్, చీతా హెలికాప్టర్లను నడిపారు. పలు రెస్క్యూ ఆపరేషన్లలో పాలుపంచుకొన్నారు. ఈ రోజు జరిగిన మిలిటరీ బ్రీఫింగ్‌లో కేంద్రం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు కనిపిస్తోంది. దాడి ఎంతా పక్కాగా చేసిందో ఈ బ్రీఫింగ్ విషయంలోనూ అంతే పక్కాగా వ్యవహరించింది. ఇందులో పాల్గొన్న భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి.. కశ్మీరీ పండిట్. ఈ ఆపరేషన్‌ను వ్యూహాత్మక విజయంగా చూడటమే కాకుండా కలిసికట్టుగా చేసిన కృషిగా కేంద్రం చూపాలనుకున్నట్లు వెల్లడవుతోంది. మహిళలు నాయకత్వం వహిస్తారు.. ప్రతీకారం తీర్చుకుంటారని వెల్లడి చేయాలనుకుందని తెలుస్తోంది. పలువురు పర్యాటకులను వారి భార్యల ముందు చంపినదానికి కౌంటర్‌గా ఈ ఇద్దరు మహిళలను ముందు వరుసలో నిలబెట్టారని పలువురు అభివర్ణిస్తున్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**గోపాలపురం, (విశాఖ సమాచారమ్):-** ఈరోజు దూబచర్ల గ్రామంలో గోపాలపురం మద్దిపాటి వెంకటరాజు పాస్టర్ పూరేళ్ళ సమూయేలు కుటుంబంలో సేవకురాలు పూరెళ్ళ రత్నమణికి సీఎం . రిలీఫ్ పండ్ చెక్ రూ:59,739/. అందజేసారు.

## ముగిసిన మేడే వారోత్సవాలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఉత్తర్వుల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎం బబిత గారి ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జ్ మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శిశ్రీ ఏ కృష్ణ ప్రసాద్ గారు ఈరోజు మే డే వారోత్సవాల్లో ఆఖరి రోజు లో భాగంగా విజయనగరంలోని అసంఘటిత భవన నిర్మాణ కార్మికులు కు న్యాయ సేవా సదన్ , జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారి కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సును నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాశ్వత లోక్ అదాలత్ ఛైర్మన్ గౌరవనీయులు శ్రీ దుర్గయ్య గారు మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గారు పాల్గొన్నారు .కార్మిక శాఖలో అమలవుతున్నటువంటి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి

సవివరంగా అడిగి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఎంతమంది కార్మికు లు లబ్ది పొందినారు, వాటి గురించి ఆరా తీశారు కార్మిక శాఖ అధికారులతో సిబ్బందితో చర్చించారు. అసంఘటిత కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు . ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్మిక చట్టాల గురించి, వేతన సవరణ చట్టం గురించి మరియు వారి హక్కులు బాధ్యతలు గురించి తెలియజేసినారు. వారి యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఉండవలసిన కనీస సౌకర్యాలు యాజమాన్యం కల్పిస్తున్నదా లేదా అని వారితో ముఖాముఖిగా చర్చించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయం గురించి వారికి తెలియజేశారు.కార్మికులకు ఏ విధమైన న్యాయ అవసరతలు ఉన్న ఎడల జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గౌరవనీయులు శ్రీ జి దుర్గయ్య గారు శాశ్వత లోకదా ఛైర్మన్ గారు మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ 2015లో అసంఘటిత భవన కార్మికులకు ఏర్పాటు చేసినటువంటి పథకమును గురించి వారికి వివరించారు ప్రతి ఒక్కరూ కార్మిక శాఖలో రిజిస్టర్ చేయించుకొని ఈ శ్రమ కార్డులను పొందాలని తెలియజేశారు లేదా జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1 5 1 0 0 కి ఫోన్ చేసి న్యాయ సలహాలను పొందవచ్చని తెలియజేశారు. న్యాయపరమైన సమస్యలు ఉన్న ఎడల నేరుగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సంప్రదించవచ్చునని తెలియజేశారు.కార్మికులకు కర్షకులకు న్యాయ సహాయం అందించడానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎప్పుడూ ముందుంటుందని వారికి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి శ్రీనివాస్ గారు హాజరైనటువంటి అసంఘటిత భవన నిర్మాణ కార్మికులను వివరాలను సేకరించారు వారందరికీ ఈ శ్రమ కార్డులను అందజేయడానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## అల్లూరికి ఘన నివాళులు



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన స్మారక మందిరాన్ని సందర్శించి ఆ మహనీయుడి సమాధి వద్ద పుష్పగుచ్చాన్ని ఉంచి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ మరియు అనకాపల్లి జిల్లా వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లోచల సుజాత.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్య మంలో ఆయన చేసిన పోరాటాలను కొనియాడుతూ ఆయన స్మారక మందిరము మా గ్రామంలో ఉండటం మా అదృష్టమని తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి కృష్ణ, వార్డ్ మెంబర్ కాళ్ళ శ్రీదేవి, చిటికెల వివేకానంద, కుండల పెదబాబులు, లక్ష్మణ్, తామరపల్లి శివ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కృష్ణా దేవి పేట అల్లూరి పార్కులో ఘనంగా నివాళులు

### అర్పించిన విశ్రాంత అదనపు ఎస్పి కరణం సత్యనారాయణ



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** ఉద్యమాలకు స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు అని ఉమ్మడి విశాఖ జిల్లా విశ్రాంత అదనపు ఎస్పీ, అల్లూరి చరిత్ర విశ్లేషకులు కరణం సత్యనారాయణ, అల్లూరి యువజన సంఘం జాతీయ కార్యదర్శి పల్లా భాస్కరమని అన్నారు. అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని పరిష్కరించుకొని గొలుగొండ మండలం కృష్ణ దేవి పేట లోగల సీతారామరాజు ,గంటందొర, సమాధులకు , విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరణం సత్యనారాయణ మాట్లాడుతూ 2007లో స్థానికంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సమయంలో అల్లూరి జీవిత చరిత్ర భావితరాలకు తెలిసే విధంగా నందన వనములో 30 శిలాఫలకాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మరింత అల్లూరి చరిత్ర తెలిసే విధంగా మరిన్ని శిలాఫలకాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే అల్లూరి పార్కులో అల్లూరి పోరాట చరిత్ర తెలిసే విధంగా 50 చిత్రపటాలు త్వరలో ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఇప్పటికే అల్లూరి సీతారామరాజు చరిత్రకు సంబంధించి చరిత్ర పుస్తకాలను రచించి ప్రచురించడం కూడా జరిగిందన్నారు. అల్లూరి చరిత్ర బావి తరాలకు పూర్తిస్థాయిలో తెలిసేలా విధంగా పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం అల్లూరి యువజన సంఘం జాతీయ కార్యదర్శి పల్ల భాస్కరమని మాట్లాడుతూ అతి చిన్న వయసులో స్వతంత్రం కోసం ప్రాణం త్యాగం చేసిన మహనీయుడు అల్లూరి అని ఆయన చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకొని దేశ పౌరుషాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ, అల్లూరి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అంబటి వరహాలు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమోషన్స్ లలో ఏబీసీ రిజర్వేషన్లు అమలు కొరకు వినతిపత్రం



**కొవ్వూరు/మంగళగిరి, (విశాఖ సమాచారమ్):-** ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు మేరకు షెడ్యూల్ కులాల రిజర్వేషన్లలో కేటగిరీల వారీగా ఏ బి సి అమలుకు ఆర్డినెన్స్ తెచ్చిన ప్రభుత్వం సంబంధిత డిపార్టుమెంట్ల యందు ప్రమోషన్స్ లో కూడా అమలు చేసే విధంగా జీ ఓ విడుదల చేయవలసిందిగా మంగళగిరి పార్టీ ఆఫీసులో బుధవారం జరిగిన గ్రీవెన్స్‌లో సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ బాల వీరాంజనేయస్వామి కొవ్వూరు నియోజకవర్గ ఉద్యోగులు వినతిపత్రం అందజ్జేరు.

ఈ సందర్భంగా జీ ఓ అమలుకు సహకరించవలసిందిగా లిడ్ కాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావుకు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యకు, చీఫ్ సెక్రటరీ పేషీలో, మంత్రి నారా లోకేష్ పేషీలో, సోషల్ వెల్ఫేర్ పేషీలో, మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవిలకు వినతి పత్రాలు అందజేసినట్లు ఉద్యోగ సంఘ ప్రతినిధులు దున్నా దుర్గారావు, బొల్లిపో మధు శేఖర్, ముప్పిడి ప్రకాష్ , తదితరులు తెలిపారు.

## మలేరియా నిర్మూలనకు ఇంటిలోపలే మందు స్ప్రే

### మందు పిచికారీకి 157 గ్రామాల ఎంపిక - జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ సేతు మాధవన్

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** మలేరియా నిర్మూలనకు ఇంటి లోపల గోడలమీద ఏసిఎం 5 % (ఆల్ఫా సైఫర్ మెత్రిన్) స్ప్రే చేయాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ సూచించారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా 157 గ్రామాలను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో అమలు చేయనున్న మలేరియా నిర్మూలనా కార్యక్రమంపై, వ్యాధి ఎక్కువగా ఉన్న 18 మండలాలకు చెందిన ప్రత్యేకాధికారులు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్‌డిలు, వైద్యాధికారులు, మలేరియా సబ్ యూనిట్ అధికారులతో ఆయన బుధవారం తమ ఛాంబర్ నుంచి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ, మలేరియా వ్యాప్తిని నిరోధించడానికి మొత్తం 22 పిహెచ్‌సిల పరిధిలోని 157 గ్రామాల్లో రెండు విడతలుగా ఏసిఎం మందును పిచికారీ చేయనున్నట్లు తెలిపారు. గత నాలుగేళ్ల నివేదికల ఆధారంగా, ప్రతీ వెయ్యి మంది జనాభాకు రెండు లేదా అంతకన్నా ఎక్కువ మలేరియా కేసులు నమోదైన గ్రామాలను మలేరియా ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించి, ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మే 1 నుంచి జూన్ 15 వరకు మొదటి విడత, జులై 1 నుంచి ఆగస్టు 15 వరకు రెండో విడత ఏసిఎం మందును పిచికారీ చేయనున్నట్లు వెల్లడించారు. అన్ని గదుల్లో గోడలమీద ఈ మందును పిచికారీ చేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల గోడలపై వ్రాలే



దోమలు శక్తిని కోల్పోయి క్రమంగా నశించిపోతాయని చెప్పారు. ఇలా మందు పిచికారీ చేసినప్పుడు ఆ ఇంటి గోడలపై 10 నుంచి 12 వారాలు వరకు ఆ మందు ప్రభావం ఉంటుందని, ఆ లోగా గోడలను కడగడం గానీ, సున్నం వేయడం గానీ చేయరాదని సూచించారు. అందువల్ల ఈ కార్యక్రమానికి ప్రజలనుంచి సంపూర్ణ సహకారం అవసరమని చెప్పారు. పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్థాయి సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలకమని పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారాన్ని తీసుకొని, ప్రతీఒక్కరూ భాగస్వాములై, జిల్లాలో మలేరియా నిరోధించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇన్‌ఛార్జి కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో జిల్లా కేంద్రం నుంచి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, జిల్లా మలేరియా అధికారి మణి పాల్గొన్నారు.

## జిల్లా పారిశ్రామికాభివృద్ధిలో మరో అడుగు

### 9, 10 తేదీల్లో నాలుగు పారిశ్రామిక పార్కు(వాడ)లకు శంకుస్థాపన

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి బాటలు వేస్తూ చిన్న పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు నాంది పలికింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ. పార్కు(వాడ) ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా తొలివిడతలో జిల్లాలో నాలుగు నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడల ఏర్పాటుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మే 1వ తేదీన నెల్లూరు జిల్లా నుంచి ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ పార్కులను ఆయా నియోజకవర్గాల పరిధిలో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేసే ప్రాంతంలో ప్రారంభించే కార్యక్రమానికి ఆయా నియోజకవర్గ శాసనసభ్యులతో కలసి రాష్ట్ర చిన్న మధ్యతరహా పరిశ్రమలు, ఎన్.ఆర్.ఐ. వ్యవహారాలు, సెర్ప్ శాఖల మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ శ్రీకారం చుట్టనున్నారు.

జిల్లాలో తొలివిడతగా ఎస్.కోట, నెల్లిమర్ల, గజపతినగరం, బొబ్బిలి నియోజకవర్గాల్లో 127.58 ఎకరాల్లో రూ.47.35 కోట్ల వ్యయంతో పారిశ్రామిక వాడలు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(ఏపిఐఐసి) ఆధ్వర్యంలో ఈ ఎం.ఎస్.ఎం.ఇ. పార్కులు కానున్నట్టు ఆ సంస్థ జోనల్ మేనేజర్ ఎం.మురళీ మోహన్ వెల్లడించారు.

మే 9వ తేదీ ఉదయం 9.00 గంటలకు ఎస్.కోట నియోజకవర్గ పరిధి బలిఘట్టంలో 57.09 ఎకరాల్లో రూ.7.00 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక వాడకు మంత్రి శంకుస్థాపన చేస్తారని, తొలిదశలో ఇక్కడ 20 ఎకరాల్లో పార్కు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.

9వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు నెల్లిమర్ల నియోజకవర్గ పరిధిలో నెల్లిమర్ల ఎఫ్.ఎస్.సి.లో 15.55 ఎకరాల్లో రూ.15.55 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పారిశ్రామిక వాడకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

10వ తేదీ శనివారం ఉదయం 9.00 గంటలకు గజపతినగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని కొండకిందాంలో 57.49 ఎకరాల్లో రూ.17.89 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న పారిశ్రామిక వాడకు, ఉదయం 11 గంటలకు బొబ్బిలి నియోజకవర్గ పరిధి కొట్టక్కిలో 10 ఎకరాల్లో రూ. 7 కోట్ల వ్యయంతో ఏర్పాటు కానున్న పార్కుకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారని ఏపిఐఐసి జోనల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు, జిల్లా అధికారులు పాల్గొంటారని వెల్లడించారు.

## అమ్మవార్లకు నీళ్లధార సమర్పణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** అంగటి దిబ్బలో కొలువున్న శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ, ముత్యాలమ్మ, పోలమ్మ అమ్మవార్ల 25వ జాతర మహోత్సవాల సందర్భంగా నీళ్ల ధార కార్యక్రమములో 1000 మందికి పైగా మహిళలు పాల్గొని ముగ్గురు అమ్మవార్లకు నీళ్ల ధార సమర్పించారు. ఈ నెల 12వ తేదీన తొలెళ్ల సంబరం,13వ తేదీన అమ్మవారి పూజా కార్యక్రమాలతో పాటు జాతర మహోత్సవాలు కూడా ఉంటాయని.13,14వ తేదీలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులందరూ విచ్చేసి అమ్మవార్ల దర్శనం చేసుకుని అనుగ్రహాన్ని పొందగలరని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

## ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్య “ఆపరేషన్ సిందూర్”

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** అందమైన ప్రదేశాలను చూసి ఆస్వాదించేందుకు, ఆహ్లాదమైన వాతావరణంలో గడిపేందుకు వెళ్లిన అమాయకులైన పర్యాటకులను అన్యాయంగా పొట్టనబెట్టుకున్న ఉగ్రమూకల చర్యకు ప్రతిచర్యే “ఆపరేషన్ సిందూర్” అని రాష్ట సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.. పహల్గామ్ దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకోవడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. భారత సాయుధ బలగాలు ఉగ్రవాద శిబిరాలపై మెరుపుదాడి చేసి గట్టి సమాధానమిచ్చాయని, తీవ్రవాదంపై భారత ఉక్కు సంకల్పానికి ఇది ఒక నిదర్శనం అని వెల్లడించారు. ఈ సందర్భంగా భారత సైన్యానికి వందనం అని పేర్కొన్నారు. కశ్మీర్ లోని అనంత్ నాగ్ జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయలో ఉగ్రమూకల విచక్షణ రహిత కాల్పులతో పహల్గాంలో అన్యాయంగా ఎంతో మంది భారతీయ స్త్రీల నుదటన సింధూరం లేకుండా చేసిన బాధిత పర్యాటకుల ఆత్మలకు ఈ దాడితో శాంతి చేకూరుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ దాడి పర్యాటకులపై కాదు, భారత్ పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు.. అమాయకులైన పర్యాటకులను బలిగొన్న ఘటన హృదయ విదారకమైనదని, దేశ సమగ్రతకు, ఐక్యతకు చిచ్చుపెట్టాలని చూస్తే సహించబోమని తెలిపారు. చేసిన పాపానికి పాకిస్థాన్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు..యావత్ భారతదేశం ఉగ్రవాదుల దుశ్చర్యను ఖండించాల్సిన సమయం ఇదని... భారత సైన్యానికి అండగా నిలవాల్సిన తరుణమని పిలుపునిచ్చారు... భారతదేశ ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నంచేయలేదని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని సూచించారు.. అందరూ ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్ని తిప్పికొట్టాలని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుందాం.. ఉగ్రవాదుల దాడుల నుంచి దేశ పౌరులను రక్షించుకుందామని పిలుపునిచ్చారు... భారత్ మాతా కీ జై... జై జవాన్ అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నినదించారు.

2nd pages11.qxd 5/7/2025 7:36 PM Page 4



విశాఖ సమాచారమ్
గురువారం 8-5-2025

## గనులు దోచిన ఘనులు

అనంతపురం జిల్లా ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఎట్టకేలకు నిందితులకు శిక్ష పడిరది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ కేసులో న్యాయమూర్తి టి.రఘురాం మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రధాన నిందితుల్కెన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జ్కెలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జ్కెలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. నిందితులు జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా ఆరు నెలల సాధారణ జ్కెలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు. ఓబుళాపురం మైనింగ్ కార్పొరేషన్‌కు రూ.2 లక్షల జరిమానా విధించారు. 2009లో ఓఎంసీ అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేయగా, కేంద్రం అనుమతించింది. సీబీఐ ఎఫ్‌ఐఆర్‌ను సవాలు చేస్తూ హైకోర్టు నుంచి సుప్రీం కోర్టు దాకా పలు పిటిషన్‌లు దాఖలు కాగా చివరికి సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. 2011లో మొదటి అభియోగ పత్రం దాఖలు చేయగా, అనంతరం ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని నిందితురాలిగా, గాలి జనార్ధనరెడ్డి వ్యక్తిగత సహాయకుడు మెఫజ్ అలీఖాన్‌ను, నాటి మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిందితులుగా చేర్చుతూ అనుబంధ అభియోగ పత్రాలు దాఖలు చేసింది. 2009లో నమోద్కెన కేసులో కోర్టు కేసులు, డిశ్చార్జి పిటిషన్‌లు, హైకోర్టులో క్వాష్ పిటిషన్‌లతో అడుగడుగునా జాప్యం జరుగుతూ వచ్చింది. సుప్రీం కోర్టు ఈ కేసు విచారణను పర్యవేక్షిస్తూ గడువును పొడిగిస్తూ వచ్చింది. చివరికి ఈ నెల 10వ తేదీలోగా పూర్తి చేయాలని గడువు విధించడంతో గత నెల 28న వాదనలు ముగించిన సీబీఐ కోర్టు మంగళవారం తీర్పు వెలువరించింది. 4 అభియోగ పత్రాల్లోనూ కలిపి సీబీఐ 9 మందిని నిందితులుగా చేర్చింది. విచారణ దశలోనే లింగారెడ్డి మృతి చెందగా, శ్రీలక్ష్మిని కేసు నుంచి డిశ్చార్జి చేస్తూ 2022 నవంబరులో తీర్పు వెలువరించింది. మిగిలినవారిలో నలుగురికి జ్కెలు శిక్ష విధించగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది.

కేంద్రం నోటిఫికేషన్ ప్రకారం సరిహద్దుల వివాదం, అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు చేయడానికి సీబీఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. అనంతపురం సరిహద్దుల్లో బళ్లారి రిజర్వుడు ఫారెస్ట్‌లో ఓఎంసీ, బళ్లారి ఐరన్ ఓర్ ప్రైవేట్ లిమిటెడ్‌ల అక్రమ మైనింగ్‌తోపాటు రెండు రాష్ట్రాల సరిహద్దు వివాదంపై దర్యాప్తు చేయడానికి కేసు నమోదు చేసింది. సీబీఐ దర్యాప్తు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 467ను సవాలు చేస్తూ ఓఎంసీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా 2010 డిసెంబరులో సింగిల్ జడ్జి సీబీఐ దర్యాప్తును రద్దు చేశారు. తరువాత సీబీఐ దాఖలు చేసిన అప్పీలుపై విచారించిన ధర్మాసనం 2010 డిసెంబరులో సింగిల్ జడ్జి ఉత్తర్వులను నిలిపివేసింది. అయితే అక్రమ మైనింగ్‌కే దర్యాప్తును పరిమితం చేసింది. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కమిటీ సరిహద్దుల వివాదాన్ని తేల్చేదాకా దాని జోలికి వెళ్లరాదని పేర్కొంది. ఈ ఉత్తర్వుల ప్రకారం అక్రమ మైనింగ్‌పై దర్యాప్తు పూర్తి చేసింది. లీజు ప్రాంతానికి సమీపంలో ఉన్న సుంకులమ్మ ఆలయాన్ని ఓఎంసీ ధ్వంసం చేసింది. అక్రమ మైనింగ్‌కు అడ్డుగా ఉందన్న కారణంగా ఆలయాన్ని కూల్చివేసింది. ఆలయం ఉన్న ప్రాంతలో నాణ్యమైన ఖనిజం ఉన్నందున స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఆలయం కూల్చివేయడంతోపాటు అక్కడ అసలు గుడే లేదని నిందితులు బొంకారు.

ఓఎంసీ కేసులో ఎ8, ఎ9లుగా ఉన్న మాజీ ఐఏఎస్ కృపానందం, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషులుగా పేర్కొంటూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. వీరిపై ఆరోపణలకు సంబంధించి సరైన ఆధారాలు లేవని పేర్కొన్నారు. మంత్రిగా విధులు నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డిపై ఆరోపణలు రుజువు చేయడానికి ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంది. వాస్తవంగా సీబీఐ మొదటి అభియోగ పత్రం దాఖలు చేసినపుడు సబితా ఇంద్రారెడ్డిని సాక్షిగా పేర్కొంది. అయితే 2014లో మంత్రి పాత్ర ఉందంటూ సబితతోపాటు కృపానందాన్ని నిందితులుగా చేర్చుతూ అభియోగ పత్రం దాఖలు చేసింది. ఏపీఎండీసీకి రిజర్వు చేసిన 25 హెక్టార్లను కూడా ఓఎంసీకి కట్టబెట్టాలని రాజగోపాల్, శ్రీలక్ష్మిలు ప్రయత్నించగా మంత్రిగా తాను అంగీకరించలేదని వాంగ్మూలం ఇచ్చారు. అంతేగాకుండా లీజుల మంజూరు నిమిత్తం జీవోలో జారీకి తన ముందుంచిన ఫైలులో 'క్యాప్టివ్' మైనింగ్ అని ఉందని, తరువాత జీవో వెలువడ్డాక అది లేదని తెలిపారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న సీబీఐ కోర్టు ఆమెను నిర్దోషిగా పేర్కొంది.

## పంచాంగం

గురువారం 8-5-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. ఏకాదశి ప. 12.30 |
| నక్షత్రం | : ఉత్తర ఫాల్గుణి రా. 9.06 |
| వర్జ్యం | : లేదు |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# అరాచకాలపై ఎక్కుపెట్టిన తూటా ఆయన సినిమా

## నేడు సంచలన దర్శకుడు టి.కృష్ణ వర్ధంతి



రాశికంటే వాసి గొప్పదని నమ్మే వ్యక్తి తొట్టంపూడి కృష్ణ. (టి. కృష్ణ). 1950లో ప్రకాశం జిల్లా టంగుటూరి మండలం కాకుటూరివారి పాలెంలో జన్మించారు. కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చిన ఈయనకు బ్యాంక్ ఉద్యోగి పోకూరి బాబూరావు పరిచయంతో సినిమాలకు దర్శకత్వం వహించే స్థాయికి ఎదిగాడు. చేసిన చిత్రాల సంఖ్య తక్కువే అయినా అవి సంచనాలు క్రియేట్ చేశాయి. ఎన్నో సామాజిక అంశాలను పూసగుచ్చినట్లు చూపించి పాలకుల అవినీతి అరాచకాలపై తూటాలను ఎక్కుపెట్టేలా చేశాడు. అందుకేనేమో మృత్యువు కూడా ఆయనపై కన్నేసిందని ఆయన చనిపోయిన సందర్భంగా విజయశాంతి పలికి పలుకులు ఇప్పటికీ ఆ కుటుంబంలో గుర్తిండిపోయాయి. ఎన్నో పోరాట చిత్రాలు తీసిన ఆయన కేన్సర్ వ్యాధితో చేసిన పోరాటంలో విఫలమయ్యాడు. 1987 మే8న తుదిశ్వాస విడిచారు. నేడు ఆయన వర్ధంతి ఈ సందర్భంగా ఆయన గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.

**తొలి అడుగు**

గుత్తా రామినీడు దగ్గర అసోసియేట్ దర్శకునిగా తల్లీకూతుళ్ళు చిత్రానికి పనిచేశారు. కానీ అక్కడ సినిమా వాతావరణం నచ్చక తిరిగి ఇంటికి వెళ్ళిపోయారు. తన మేనమామ పొగాకు వ్యాపారం చూసుకునేవాడు. అయినా సమాజంలోని పోకడలపై ఏదో తెలీని ఆవేదన. దాన్ని తన కలంతో పేపర్‌పై పెట్టేవాడు. అవి వినేవారు తక్కువ. అలాంటి సమయంలో పోకూరి బాబూరావుతో ఏర్పడిన పరిచయం మలుపుతిప్పింది. ఇద్దరూ కమ్యూనిస్టు భావాలు గలవారే. తర్వాత పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవారు. అలా వారి ప్రయాణం ఈతరం బేనర్ స్థాపించి సినిమాలు నిర్మించడానికి బాబూరావు సహకరిస్తే దర్శకుడిగా కృష్ణ చేశారు.

**ప్రతిఘటనకు తొలి అడుగు అక్కడే**

తొలి సినిమాగా నేటి భారతం తీశారు. దానికి నంది అవార్డు కూడా దక్కింది. ఇక ప్రతిఘటన సినిమా కథ చాలా చిత్రంగా సెట్ అయింది. మదరాసులో పాండిబజార్లో సినిమావాళ్ళంతా ఓ హొటల్‌కు భోజనానికి వచ్చేవారు. అక్కడ తన మిత్రులతో కథ గురించి టి. కృష్ణ చర్చిస్తుండగా పక్కనే టేబుల్‌పై భోజనం చేస్తున్న ఉషాకిరణ్ మూవీస్‌కు సంబంధించిన అట్లూరి రామారావు వీరి సంభాషణలు విన్నారు. వీరిలో నిబద్ధత నచ్చి మరుసటి రోజు రామోజారావుకు పరిచయం చేశారు. అలా ప్రతిఘటన మొదల్కెంది. ఆ సినిమాలో ఓ రౌడీ ఎమ్మెల్యేగా నిలబడి గెలుస్తాడు. విజయశాంతి అతని వల్ల మోసపోతుంది. అలాంటిది అతన్ని సన్మానించే క్రమంలో విజయశాంతి చేసిన ఉపన్యాస సంభాషణలు చిత్రానికి హైల్కెట్ అయ్యాయి. ఎమ్మెల్యే ఎంతోమంది హత్యచేసి ఈ స్థాయికి వచ్చారు. అలాంటిది ఇంకా ఎన్నో హత్యలు చేయాలి. అవినీతిని, అక్రమాలను అంటూ పొగుడుతూ మరోవైపు ఉద్రేకమైన ప్రసంగంతో అతన్ని గొడ్డలి పెట్టి నరికేస్తుంది. ఈ సన్నివేశానికి కథ చెప్పినప్పుడు రామోజీరావుగారు ఫిదా అయిపోయారు. నేను ఎప్పటినుంచో ఇలాంటి సినిమా కోసం ఎదురు చూస్తున్నానంటూ.. అది నీ రూపంలో వచ్చిందని కితాబిచ్చారు. 1985లో విడుదల అయిన ఈ సినిమా ఒక ట్రెండ్ సృష్టించింది.

**వందేమాతరం వరుస మారుతోంది**

ఇలా ఒకటేమిటీ ప్రతి సినిమాలోనూ తన ఆవేదనను, ఆలోచనను, సమాజ బాధను ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్ని ఎలుగెత్తి చాటారు. వందేమాతరంలో వందేమాతరం వరస మారుతోంది. తరం మారుతోంది. స్వరం మారుతోందంటూ... పాటలు సినిమాకు హైల్కెట్.

– ఇక అప్పట్లోనే దేశంలో దొంగలు పడ్డారంటూ.. పాటరూపంలో చెప్పిన ఆ సాహిత్యం ఇప్పటికీ ఇంకా కదలాడుతూనే వున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం రాజకీయ ముఖ చిత్రం కూడా అలానేవుంది. సుమన్, విజయశాంతి కాంబినేషన్‌లో రూపొందిన ఈ పాటలో దేశంలో దొంగలు పడ్డారూ.. వీరి తస్సా దియ్యా, దేశాన్ని దోచుకుంటున్నారు.. వీరి గోతులు తీయా.. ఊసరివెళ్లి వేషం మారెనా.. అంటూ అప్పటి పాలకులను చీల్చిచెండాడాడు.

దేవాలయంలో దేవాలయ ప్రవేశం గురించి ఆయన చెప్పిన విధానం చాలా బాగుంది. మలయాళంలోనూ ఓ సినిమాకు దర్శకత్వం వహించిన టి. కృష్ణ. తెలుగులో రేపటి పౌరులు సినిమా సరికొత్త ఒకవడి సృష్టించింది. పి.ఎల్. నారాయణ తన కొడుకు.. అయ్యా నే చదువుకుంటా అంటే, బీఏలు, ఎంఏలు చేసినోళ్ళు సంకనాకిపోయారూ.. అంటూ పాట రూపంతో హృద్యంగా చూపించాడు కృష్ణ. ఇక నేటిభారతం ఎలా వుందో అప్పట్లోనే రుచి చూపించాడు. ఇలా వేళ్ళమీద లెక్కబెట్టే సినిమాలు తీసిన ఆయన తన సినిమాలను సంచలనాలు సృష్టించేలా చేశారు.

**– సుగుణశేఖర్‌రెడ్డి గుమ్మళ్ల (ఫ్రీలాన్స్ జర్నలిస్ట్)**

# దైవస్మరణ




ఒకరోజు ఓ గురువుగారు

తన ఎదుట ప్రత్యక్షమైన భగవంతుడిని అడిగాడు...

"నువ్వెవరిని ఎక్కువగా ప్రేమిస్తున్నావో చెప్పవా?" అని.

అప్పుడు దేవుడు ఓ రైతు వివరాలు చెప్పి అతనంటే తనకెంతో ప్రియమని, అతనిని వీలుంటే కలుసుకో అని చెప్పాడు.

సరేనన్న ఆ గురువు ఆ రైతు పని చేస్తున్న పొలం దగ్గరకు వెళ్ళాడు. దేవుడు చెప్పిన గుర్తులతో ఆ రైతును కలిసాడు.

గురువు తనను పరిచయం చేసుకుని "నువ్వు దేవుడిని ప్రతిరోజూ ఎన్నిసార్లు స్మరించుకుంటావు?" అని అడిగాడు.


రైతు "ఉదయం లేచీలేవడంతోనే ఒకసారి, రాత్రి పడుకునే ముందు దేవుడిని స్మరిస్తాను. ఈ మధ్యలో నేను చేయవలసిన పనులకు నన్ను అంకితం చేసుకుంటాను" అన్నాడు.

"అలాగా" అనుకున్న గురువు

మరుసటిరోజు తన ఎదుట ప్రత్యక్షమైన దేవుడితో "అదేంటీ రోజుకి రెండుసార్లు మాత్రమే తలిచే ఆ రైతంటే నీకు ఇష్టమా? అనుక్షణమూ తలిచే నాకన్నా అతనెక్కువయ్యాడా నీకు?" అని అడిగాడు.

అప్పుడు దేవుడు "సరేగానీ నీకో పరీక్ష పడుతున్నా. నీ తలమీద ఓ పాలతో నిండిన కుండను పెట్టుకుని ఓ అయిదు మైళ్ళ దూరం నడు. అయితే ఈ అయిదు మైళ్ళ దూరంలో ఒక్క చుక్క పాలుకూడా కుండలోంచి కిందపడకూడదు. ఈ మధ్యలో నువ్వొక్కసారైనా నన్ను తలుస్తావో లేదో చూస్తాను" అన్నాడు.

"ఓస్ ఇంతేనా" అనుకున్న ఆ గురువు ముందురోజు రాత్రి నుంచే ఒక్క చుక్క పాలుకూడా నేలమీద పడకుండా నడవాలి అనే మాటమీదే తన ఆలోచనంతా నిలిపాడు. నిద్ర లేచాడు. నెత్తిమీద కుండెడు పాలతో ఐదు మైళ్ళ నడక పూర్తి చేశాడు. దారిపొడవునా ఎక్కడా ఒక్క చుక్క పాలుకూడా పడకుండా నడవాలన్న ధ్యాస తప్ప ఒక్కసారైనా దేవుడిని తలవలేదు. దేవుడి పరీక్ష దిగ్విజయంగా పూర్తి చేసిన గురువు "భగవంతుడా! నువ్వు పెట్టిన పరీక్షలో గట్టెక్కాను. కానీ నెత్తిమీద పాలకుండ ఉన్నంత సేపూ నిన్నొక్కమారైనా



స్మరించలేకపోయి ఓడిపోయాను" అని ఓటమి ఒప్పుకున్నాడు. దేవుడిని భక్తితో ఒక్కసారైనా స్మరిస్తే చాలని చెప్పడానికే సూఫీ గురువొకరు ఈ కథ చెప్పారు. అయితే ఇటువంటి కథే నారదుడి వల్ల తెలుస్తుంది. అయితే నారదుడి విషయంలో పాలు బదులు నూనె పాత్రను పరీక్షించడమైంది. పదార్థమేదైనా దేవుడి స్మరణ ప్రధానం అన్నది తెలుసుకోవాలని అనుభజ్ఞుల మాట.

**– యామిజాల జగదీశ్**

# శ్రీరాముడు కాల్పనిక వ్యక్తా?

## రాహుల్ వ్యాఖ్యలపై దుమారం



ఉపాధిహామీ పథకం వంటి విన్నూతపథకాలతో ప్రజలకు పార్టీని చేరువ చేసారు.గత మూడు సార్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారం అంచులకు కూడా వెళ్లలేక పోతున్నది. దేశంలోని 28 రాష్ట్రాలలో కేవలం కర్నాటక, తెలంగాణ లలో మాత్రమే అధికారంలో ఉంది. అదీ స్థానిక నాయకులు భావాలతో అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అన్ని వర్గాలను ఆకట్టుకునే చర్యలకు చేపట్టలేదు

భారతీయుల ఆరాధ్యదైవం శ్రీరాముడు కాల్పనికుడు అని లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించడం సంచలనం రేపింది. అమెరికాలోని బ్రౌన్ విశ్వవిద్యాలయంలో ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు.విదేశాల్లో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఆయనకు పరిపాటే. రామాయణం కాల్పనికం కాదని, రామసేతు నిజమని నాసా కేంద్రం నిర్ధారించినా నమ్మకపోవడం, ఒక మతానికి చెందిన వారిని అవమానించడమేనని విశ్లేషకులు విమర్శిస్తున్నారు. బీజేపీ భావజాలాన్ని నమ్మనని దాన్ని హిందుత్వంగా భావించినన్నారు. అందరూ కాల్పనిక వ్యక్తులే నని శ్రీరాముడు కూడా అలాంటివారిలో ఒకరిని పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ద్వారా ఆయన ఒక మతం వారిని దూరం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ లౌకికవాదం అంటూ బూజుపట్టిన వాదాన్ని పట్టుకు తిరిగితే బీజేపీకి బలం పెరుగుతుంది.కాంగ్రెస్ విముక్తి పేరుతో ప్రజలను హిందుత్వ వాదం వైపు బీజేపీ క్రమంగా మరలుస్తున్నది. మైనార్టీలు,వెనుకబడిన వర్గాల హక్కుల కోసం పోరాడడం తప్పుకాదు గాని,మెజార్టీ జనాభాని కించపరిచే వ్యాఖ్యలు చేయడం తప్పు.ఇందిరా గాంధీ రాజభరణాలరద్దు, బ్యాంకు ల జాతీయకరణ,గరీభీ హటావో వంటి నినాదాలతో ప్రజలను ఆకర్షించే విధానాలను పాటించారు.రాజీవ్ గాంధీ పంచాయతీలకు నేరుగా నిధులు వచ్చేలా రాజ్యాంగ సవరణ చేసారు. పీవీ నరసింహారావు పాలనలో ఆర్థిక సంస్కరణలు,మన్మోహన్ సింగ్ హయాంలో పోతున్నది. రాహుల్ కులగణన అంశాన్ని లేవనెత్తి బీసీలను,ఓబీసీలనూ ఆకట్టుకోవాలని లేవనెత్తారు. దాన్ని ఇప్పుడు బీజేపీ జనగణన లో కులగణన చేస్తానని ప్రకటించి తనవైపు తిప్పుకుంది. తరువాత కులగణన చేపట్టిన ఘనత తనదేనని చెప్పుకుంటుంది. ప్రతిపాదించిన కాంగ్రెస్ ను మర్చిపోతారు.ఇలా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దూరంగా వెళ్లిపోతున్నది.అలాగే ప్రాంతీయ పార్టీలతో సఖ్యత కూడా చేతకాని జాతీయ పార్టీగా ముద్రపడింది.పశ్చిమ బెంగాల్లో మమతా నాయకత్వం అంగీకరించదు.క్రేజీ వాల్ తో విభేదాలతో ఢిల్లీ పీఠం బీజేపీకి కట్టబెట్టింది. హర్యానాలో కూడా అదే జరిగింది. కాంగ్రెస్ పెద్దన్నగా ప్రాంతీయ పార్టీలు తమ కనుసన్నలతో మెలగాలనే వైఖరి మారినంత వరకూ కాంగ్రెస్ పార్టీకి తిప్పలు తప్పవు.అవసరమైతే తెర వెనుక గాడ్ ఫాదర్ లా కూటమిని నడపాలి తప్ప అధికారం కోసం అర్రులు చాచరాదు.అలాగే రాహుల్ అంటే ప్రజల్లో ఇటీవల కొంత సానుకూల వైఖరి పెరుగుతున్నది. కాని ఇలా ప్రజలనమ్మకాలు, అధ్యాత్మిక భావనలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయరాదు. ప్రజలను ఆకట్టుకునేలా వ్యాఖ్యలు ఉండాలి. బీజేపీ పై శత్రుత్వం తో ప్రజలను దూరం చేసుకోకూడదు.ఈ చిన్న విషయం తెలియని వ్యక్తి కాదు రాహుల్.ఇకపై తాను భారతదేశం ప్రజలందరి నాయకుడిగా మాట్లాడాలి తప్ప ఒక వర్గం నాయకుడిగా కాదనేది సర్వదా గుర్తించుకోవాలి.మేజార్టీ (అన్ని వర్గాల)ప్రజలను ఆకట్టుకునేలా విధానం నిర్ణయాలు చేపట్టాలి.

**యం.వి.రామారావు,సీనియర్ జర్నలిస్టు**

# ఆ 9 స్థావరాల్లోనే ఎందుకు దాడులు జరిపింది?

## ఆపరేషన్ సిందూర్

దిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. భారత త్రివిధ దళాలు సంయుక్తంగా 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని 9 ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు చేశాయి. లష్కరే తోయిబా, జ్కెషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థలు వినియోగిస్తున్న రవాణా, కార్యకలాపాలు, శిక్షణకు సంబంధించిన కీలక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడమే లక్ష్యంగా భారత్ ఈ దాడులకు దిగింది. అంతేకాదు, భారత్ సైన్యం టార్గెట్ చేసిన 9 స్థావరాలు గతంలో భారత్‌పై ఉగ్రదాడులు, చొరబాట్ల యత్నాలకు పాల్పడిన చరిత్ర కలిగి ఉన్నాయి. పాకిస్థాన్‌లోని దక్షిణ పంజాబ్‌లో ఉన్న బహవల్పూర్ ప్రాంతం భారతదేశ మోస్ట్ వాంటెడ్ పాకిస్తాన్ ఉగ్రవాది మసూద్ అజార్ నేతృత్వంలోని జ్కెషే మహ్మద్ ఉగ్రవాద సంస్థకు ప్రధాన కేంద్రంగా పేరుగాంచింది. 2001 పార్లమెంట్ దాడి, 2019 పుల్వామా ఆత్మాహుతి దాడి వంటి అనేక దాడులకు ఈ సంస్థ సంబంధం కలిగి ఉంది. లాహోర్‌కు సుమారు 40 కిలోమీటర్ల ఉత్తరాన ఉన్న మురిడ్కే, లష్కరే తోయిబా, దాని సేవా విభాగం జమాత్-ఉద్-దవాకు చాలా కాలంగా కీలక స్థావరంగా ఉంది. 200 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఈ ఉగ్రవాద కేంద్రంలో శిక్షణ ప్రాంతాలు, భావజాల వ్యాప్తి కేంద్రాలు, రవాణా సదుపాయాలు ఉన్నాయి. 2008 ముంబ్కె దాడుల వెనుక లష్కరే తోయిబా హస్తం ఉందని భారత్ ఆరోపిస్తోంది. 26/11 దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు ఇక్కడే శిక్షణ పొందారని సమాచారం.

భారత సైన్యం టార్గెట్ చేసిన మరో ప్రాంతం పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని కోట్లి. ఈ ప్రాంతం ఆత్మాహుతి బాంబర్లు, తిరుగుబాటుదారులకు ప్రధాన శిక్షణ కేంద్రంగా ఉంది. అధికార వర్గాల కథనం ప్రకారం.. కోట్లి కేంద్రంలో ఒకేసారి 50 మందికి పైగా శిక్షణ పొందే సామర్థ్యం ఉంది. ఇక జమ్మూకశ్మీర్‌లోని రాజౌరి, పూంచ్ ప్రాంతాలలో కార్యకలాపాల కోసం 2023, 2024లో గుల్పూర్‌ను పదేపదే ఫార్వర్డ్ లాంచ్‌ప్యాడ్‌గా ఉపయోగించినట్లు భావిస్తున్నారు. ఈ ప్రాంతాలలో భారత భద్రతా బలగాల కాన్వాయ్‌లు, పౌర లక్ష్యాలపై దాడులు చేసిన ఉగ్రవాదులకు ఈ ప్రదేశం ఒక వేదికగా ఉపయోగపడిరదని సమాచారం. సియాల్‌కోట్ సమీపంలోని మెహమూనా శిబిరాన్ని కశ్మీర్‌లో చారిత్రాత్మకంగా చురుకుగా ఉన్న హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ ఉపయోగించుకుంది.

ఉత్తర కశ్మీర్‌లోని సోన్‌మార్గ్, గుల్‌మార్గ్, పహల్గామ్ ప్రాంతాలలో జరిగిన దాడులతో సవాయ్‌కి సంబంధం ఉన్నట్లు భారత్ సైన్యం గుర్తించింది. అందుకే ఈ ప్రాంతంలో దాడులు జరిపింది.

# చరిత్రలో ఈ రోజు (మే 8)

**సంఘటనలు:**

1886: న్యూ యార్క్ హార్బరులో స్టాట్యూ ఆఫ్ లిబర్టీ రూపు దిద్దుకుంటున్న సమయంలో అక్కడికి 800 మైళ్ళ దూరంలో ఉన్న అట్లాంటా లోని జాన్ పెంబర్టన్ అనే ఫార్మసిస్ట్ కోకా కోలా డ్రిరక్ ని తయారుచేసాడు.

2008 – తెలుగు వికీపీడియా 40,000 వ్యాసాల మైలు రాయిని దాటిన రోజు.

**జననాలు:**

1828 హెన్రీ డునాంట్, రెడ్ క్రాస్ ఇంటర్నేషనల్ కమిటీ స్థాపకుడు, మొట్టమొదటి నోబెల్ శాంతి బహుమతి గ్రహీత

1899: ఫ్రెడరిక్ హేయక్, ఆర్థికవేత్త, అర్థశాస్త్ర నోబెల్ బహుమతి గ్రహీత

1929: గిరిజాదేవి, సేనియా, బెనారస్ ఘరానాకు చెందిన ఒక భారతీయ శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు. పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత.

1944: చలపతి రావు , తెలుగు చలనచిత్ర నటుడు

1946: జయప్రకాశ్ రెడ్డి, రంగస్థల, సినీ నటుడు, దర్శకుడు.

1980: కల్పన , ప్లేబ్యాక్ సింగర్ .

1995: ఐశ్వర్య మీనన్ , దక్షిణ భారత చలన చిత్ర నటి.

**మరణాలు:**

1794: ఆంటోనీ లావోయిజర్, ఫ్రెంచి రసాయన శాస్త్రవేత్త

1973: తాపీ ధర్మారావు నాయుడు, తెలుగు భాషా పండితుడు, హేతువాది, నాస్తికుడు.

1987: టి. కృష్ణ, తెలుగు చలనచిత్ర ఎడిటర్, దర్శకుడు, ప్రతిఘటన, రేపటి పౌరులు, నేటి భారతం వంటి విజయవంతమైన విప్లవాత్మక చిత్రాలకు దర్శకత్వం వహించాడు.

2022: మహేంద్ర రాజ్, భారతీయ నిర్మాణ ఇంజనీర్, డిజ్కెనర్. సాలార్ జంగ్ మ్యూజియంతో సహా దేశంలోని అనేక భవనాల నిర్మాణ రూపకల్పనకు సహకరించాడు

**దినోత్సవాలు:**

ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవం

ప్రపంచ తలసేమియా దినోత్సవం

2nd pages11.qxd 5/7/2025 7:37 PM Page 5



## డా ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకున్న డా. జొన్నకూటి



**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని పైడి మెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, ప్రచురణ కర్త, జర్నలిస్ట్, ఉపాధ్యాయులు డా జొన్న కూటి ప్రమోద్ కుమార్ డా ఎన్టీఆర్ కీర్తి పురస్కారం అందుకున్నారు. విజయవాడ లోని హోటల్ ఐలాపురం వేదికగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవం వేడుకల్లో మాజీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు డా అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్ అధ్యక్షులుగా జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవ వేడుకలో ఇరు తెలుగు రాష్ట్రాల నుండి సామాజిక సేవా రంగంలో ప్రసిద్ధి చెందిన దాదాపు 30 మందికి డా ఎన్టీఆర్ కీర్తి పురస్కారం పేరున మెమెంటో, శాలువా, సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎం ఆర్ ఐ విభాగం కన్వీనర్ రాజశేఖర్, రాష్ట్ర ఆర్య వైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక, శ్రీ శ్రీ కళా వేదిక కన్వీనర్ కొల్లి రమావతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ బడుల్లోనే చదవాలి




**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** బుధవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల ముద్దు ప్రైవేటు బడులు వద్దు అనే నినాదంతో ఈ యొక్క కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ప్రభుత్వం విద్యా హక్కు చట్టం సక్రమంగా అమలు చేయాలని ఆర్టికల్ 14 ప్రకారం ప్రభుత్వ బడులలో చదువుకు ధనికుల పిల్లలు మధ్యతరగతిలా పిల్లలు అనే తేడా లేకుండా చూడాలని ప్రభుత్వ బడుల్లోనే గతంలో ప్రభుత్వ బడులలో చదివి ఐఏఎస్లు ఐపీఎస్లు చదివారన్నారు. రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు మాట్లాడారు. ప్రభుత్వ బడులలో ఐఏఎస్, ఐపీఎస్పిల్లలు ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ప్రభుత్వ బడులలోనే చదివేలా విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయాలి చట్టం చేయాలి.ప్రభుత్వ బడులలో అర్హత కలిగిన విద్యా బోధకులు ఉండి కూడా ప్రభుత్వ బడులకే ప్రాధాన్యత కల్పించడం బాధాకరం అన్నారు పాపారావు ప్రభుత్వ బడుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు

ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పచ్చికొర ఈశ్వరరావు, ఎలిమెంటరీ విద్యా కమిటీ చైర్మన్ వసంత నాగేశ్వరరావు,కాపు సంఘ నాయకులు రమణ,సత్య ప్రసాద్,పసుపులేటి అప్పల నాయుడు, శ్రీను, చలపతి, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కు దుకాణంలో అగ్ని ప్రమాదం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** పరవాడ తహసీల్దార్ కార్యాలయం సమీపంలో బ్యాంక్ కాలనీ వద్ద తుక్కు దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ చేసి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ తుక్కు దుకాణంలో ఈ ప్రమాదం రెండోసారి జరిగిందని అగ్నిమాపక శాఖ అనుమతులు గాని రెవెన్యూ, కార్మిక, నుండి ఏ విధమైన అనుమతులు లేవని ఇలాంటి దుకాణాల వలన ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రమైన కాలుష్యం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని గని శెట్టి ఆరోపించారు. సమగ్ర విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని అన్నారు.

# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులు : ఎంపీ సీఎం రమేష్

● కృష్ణదేవి పేటలో అల్లూరి పార్కు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ● ఆపరేషన్ సిందూర్ లో భాగంగా మన భద్రత బలగాల కోసం దేశమంతా ప్రార్థిస్తోంది. ● అందరం ఐక్యమత్యంగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైంది కలిసి నిలబడదామంటూ పిలుపు ● భారత్ మాతాకీ జైజై హింద్ అంటూ ఆపరేషన్ సిందూర్ కు ప్రత్యేకంగా శుభాభినందనలు ● అనకాపల్లి ఎంపీ సి.ఎం రమేష్.



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ ఘనంగా అల్లూరికి నివాళులు అర్పిస్తూ ఆ మహానుభావుడి స్ఫూర్తిని మనమందరం అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.గిరిజనుల పట్ల బ్రిటీష్ పాలకులు చూపించిన క్రూరత్వాన్ని అల్లూరి ఎదిరించారని, గిరిజనుల కోసం ప్రాణత్యాగం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.కృష్ణాదేవిపేటలోని అల్లూరి సీతారామరాజు పార్కు కొరకు వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు అని అధికారంలో వున్నప్పుడు అల్లూరి పార్కు అభివృద్ధికి రూ.1.5 కోట్లు మంజూరు చేస్తున్నట్టు అప్పటి మంత్రులు ప్రకటించారు కానీ ఒక్క రూపాయ కూడా విడుదల చేయలేదు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువత అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఎంపీ నిధులు నుండి పార్కులో అభివృద్ధి పనులు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో త్వరలోనే పనులు చేపడతాం అన్నారు.అనకాపల్లి జిల్లాలోనే అల్లూరి స్మారక ప్రదేశాలన్నిటిని ఉత్తమ పర్యటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.పహల్గామ్ ఉగ్రదాడికి బదులుగా నేడు ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా త్రివిధ దళాల సమన్వయంతో దాడులు చేయడం పట్ల దేశవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.బ్రిటీష్ పాలకుల క్రూరత్వాన్ని ఎదిరించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారు నేటికీ మన త్రివిధ దళ సైన్యం రూపంలో మనతోనే ఉన్నారు అని ఈరోజు పాకిస్తాన్ మీద జరిగిన దాడులే దానికి సాక్ష్యం అని పేర్కొన్నారు.మన భద్రత బలగాల కోసం దేశమంతా ప్రార్థిస్తోంది అని అందరం ఐక్యమత్యంగా నిలబడాల్సిన సమయం ఆసన్నమైంది అని మన సైన్యానికి మద్దతుగాకలిసి నిలబడదామంటూ పిలుపునిచ్చారు.భారత్ మాతాకీ జై,జై హింద్ అంటూ ఆపరేషన్ సిందూర్ కు ఈ సందర్భంగా ప్రత్యేకంగా శుభాభినందనలు తెలియజేశారు.

# ఘనంగా అల్లూరి వర్ధంతి వేడుకలు



**గొలుగొండ, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని చీడిగుమ్మల,చోద్యం సెంటర్లో అల్లూరు సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా సిపిఐ నూతన ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మాకిరెడ్డి రామునాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఆనంతరం మాట్లాడుతూ 1917లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపట్నం మన్యంలోకి అడుగుపెట్టారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను పురిగొల్పారు. సీతారామరాజు ప్రధాన అనుచరుడు, గాం గంటందొర. ఈయనది నడింపాలెం గ్రామం.మిగిలిన అనుచరుల సాయంతో బ్రిటిష్ అధికారులపై విప్లవానికి అల్లూరి తెరతీశారు. 1922 ఆగస్టు 22న చింతపల్లి పోలీస్ స్టేషన్పై తొలిసారి దాడి చేశారు. 23వ తేదీన క్రిష్ణదేవీపేట పోలీస్ స్టేషన్, 24న తూర్పుగోదావరి జిల్లా రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్పై దాడిచేశారు. ఈ మూడు స్టేషన్లపై దాడి ద్వారా భారీగా ఆయుధాలను సేకరించుకొని విప్లవం ప్రారంభించారు. ఇక అక్కడి నుంచి వరసపెట్టి పోలీస్ స్టేషన్లపై దాడులు చేస్తూ బ్రిటిష్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు అల్లూరి. ఈ విప్లవాన్ని ఎలాగైనా అణచివేయాలని నిర్ణయించుకున్న బ్రిటిష్ ప్రభుత్వం.. మన్యంలో ముమ్మర చర్యలు చేపట్టి అల్లూరు అనుచరులను చాలా మందిని చంపేసారు.బ్రిటిష్ ప్రభుత్వం ప్రజలను పెడుతున్న కష్టాలను చూడలేని అల్లూరి ప్రాణత్యాగానికి సిద్ధపడ్డారు.1924 మే 7న మంప గ్రామాన సమీపాన సీతారామరాజు స్వయంగా లొంగిపోయారు. సీతారామరాజుపై పగతో రగిలిపోతున్న బ్రిటిష్ అధికారులు ఆయన్ని చింతచెట్టుకు కట్టి కాల్చిచంపారు. మే 8న రాజు అనుచరులు ఆయన భౌతికకాయాన్ని క్రిష్ణదేవీపేటకు తీసుకువచ్చి తాండవనది పక్కన దహన క్రియలు జరిపారు. సీతారామరాజు ఆశించి కలలుగన్న స్వాతంత్ర్యం ఆయన ఆత్మత్యాగం చేసిన నేటి పాలకుల పరిపాలన బ్రిటిష్ ప్రభుత్వం కన్నా పీడించుకొని పరిపాలన సాగిస్తున్నారు తప్ప దేశ రాష్ట్ర సంపద అందని ద్రాక్ష లాగా పరిపాలన చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, డి.సి.హెచ్ క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శి జి.రాధాకృష్ణ, ఎల్. సత్యనారాయ, పోతల సత్యనారాయణ, ఎమ్. సత్యనారాయణ, బి బాబులు,పి. ప్రసాద్, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా నర్సీపట్నంలో భారీ కార్యక్రమం

### శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో ప్రతిజ్ఞ



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా నర్సీపట్నం లో ఎన్టీఆర్ స్టేడియం మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో బుధవారం భారీ సంఖ్యలో ప్రజలతో మద్దతు కార్యక్రమం నిర్వహించారు. గాంధీ విగ్రహం ఎదుట భారత సైన్యానికి సంపూర్ణ మద్దతుగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గత అర్ధరాత్రి ఉగ్రవాదులపై భారత సైన్యం ప్రతీకార దాడులకు పూర్తి మద్దతుగా నిలుస్తున్నట్టు తెలిపారు. పహాల్గామ్ లో పర్యాటకులపై జరిగిన దారుణ కాల్పులు, 26 మంది అమాయకుల ప్రాణాలు తీసిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దేశాన్ని షాక్ కు గురి చేసినదని, అలాంటి దుర్మార్గులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారికి తగిన శాస్తి తప్పదని స్పష్టం చేశారు. ఉగ్రవాద దాడులకు భారతదేశం ఏ విధంగానూ భయపడదని, దేశ భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలకూ ప్రజలు వెన్నుదన్నుగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీ లవారు, అనివార్గాలవారు మద్దతు గా నిలవాలని స్పీకర్ కోరారు. భారతదేశం ఎప్పుడూ శాంతియుత దేశంగా వ్యవహరిస్తుందనీ దీనిని అలుసుగా చూడటం, దాడులకు పాల్పడటం సరి కాదు అని స్పీకర్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోధీ నాయకత్వంలో దేశ ప్రజలంతా భారత సైన్యానికి అండగా నిలుస్తున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం వార్డు కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, ధనమిరెడ్డి మధు,డబ్బీరు శ్రీకాంత్, వార్డ్ ఇన్‌చార్జిలు నాగేంద్ర రాజు, చింటూ, నేరెళ్ల రాజేష్, మార్కెట్ రాజా, పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ విష్ణు స్వరూప్






**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని పరవాడ మండలం గొర్లెవానిపాలెం పోర్టికో గేటెడ్ కమ్యూనిటీలో యూనియన్ అధ్యక్షులు కాశి ప్రసాద్, కార్యదర్శి అమరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఎస్పి విష్ణు స్వరూప్, సీఐ ఆర్ మల్లికార్జున్ రావు ఈ విధంగా అన్నారు. ఈ సమావేశంలో దొంగతనాలు, సైబర్ నేరాలు, ట్రాఫిక్ సంబంధిత అంశాలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగతనాలను గుర్తించి నివారించుకోవచ్చు కాబట్టి గేట్ పాస్ యాప్ మరియు టీపీలింక్ ఆధారిత సిసి కెమెరాలను అమర్చడం ద్వారా నివాస సముదాయాల్లో భద్రతను పెంచుకోవాలని సూచించారు. అధికారికంగా అనుమతి పొందిన యాప్స్ మాత్రమే ఉపయోగించాలని, బెట్టింగ్ యాప్స్ పిల్లలను మోసం చేసి, డబ్బు పెట్టుబడి పెట్టించేలా లాక్కెళ్తున్నాయని, చివరికి వారు దొంగతనాలు, స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

ట్రాఫిక్ పరంగా, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, వాహనాలపై చెల్లుబాటు అయ్యే బీమా ఉండేలా చూసుకోవాలని, రోడ్డు భద్రత విషయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

సైబర్ నేరాలు జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమ్యూనిటీ సభ్యులు అడిగిన సందేహాలకు డీఎస్పీ శ్రీ విష్ణు స్వరూప్ సమాధానమిచ్చి నివృత్తి చేశారు.

# వైకాపా ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి వేడుకలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర గణేష్ ఆదేశాలు మేరకు బుధవారం మన్యంవీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా పెద బొడ్డేపల్లి రోడ్డు, వైస్సార్ ట్యాంక్ బండ్ వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి మునిసిపల్ చైర్మన్ సుబ్బలక్ష్మి నివాళుర్పించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏకా శివ ప్రసాద్, పెట్ల అప్పలనాయుడు, తమరాన శ్రీను ,దాడి బుజ్జి, వీరమాచినేని జగదీశ్వరి బేతిరెడ్డి విజయ్, కణితి వాసు, దేవత అరుణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ - సోషల్ (స్కూల్ అసిస్టెంట్)

### ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం(1900-1950) 10 వ తరగతి

1. చరిత్రకారుడైన ఎరిక్ హాబ్స్ బామ్ 20వ శతాబ్దాన్ని' తీవ్ర సంచలనాల యుగము' గా పేర్కొన్నాడు.
2. తీవ్ర ఆర్థిక మాంద్యం- 1929
3. మొదటి ప్రపంచ యుద్ధం 1914 సం.లో ప్రారంభమైంది.
3. మొదటి ప్రపంచ యుద్ధంలో తూర్పున జపాన్, చైనా నుంచి పడమరన అమెరికా వరకు దాదాపు అన్ని దేశాలు పాల్గొన్నాయి.
4. మొదటి ప్రపంచ యుద్ధంలో 1918 లో జర్మనీ దాని మిత్ర దేశాలు ఓడిపోగా బీ బ్రిటన్ ఫ్రాన్స్ లు గెలుపొందాయి.
5. రెండవ ప్రపంచ యుద్ధంలో ఒకవైపు జర్మనీ దాని మిత్ర దేశాలైన జపాను , ఇటలీలు ఉండగా మరొక వైపు బ్రిటన్ , ఫ్రాన్స్ , చైనా, రష్యా , అమెరికాలు ఉన్నాయి.
6. రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మనీ దాని మిత్ర దేశాలు ఓటమి పాలయ్యాయి.
7. 1945 సం.లో అమెరికా జపాన్లోని హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబు వేయడం వలన దాదాపు రెండు లక్షల 50 వేలమంది చనిపోయారు.

**కరెంట్ అఫైర్స్**

1. ఇటీవల బెంగళూరులో ఎన్ని అడుగుల ఎత్తైన హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు?
జ.72 అడుగులు
2. ప్రపంచ ఆర్థిక ఫోరం 2025లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్న నాయకుడు ఎవరు?
జ.అశ్విని వైష్ణవ్
3. 'జీజామాత సమ్మాన్ సమరోహ్' ఇటీవల ఏ నగరంలో నిర్వహించబడింది?
జ. భోపాల్
4. అండమాన్ నికోబార్ దీవుల నుండి జీవన్ ట్యాగ్ పొందిన ఉత్పత్తి ఏమిటి?
జ. వర్జిన్ కొబ్బరి నూనె
5. 'సంచార్ సతి' అనే యాప్‌ను ఎవరు ప్రారంభించారు?
జ. జ్యోతిరాదిత్య సింధియా
6.. 2025 ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ టైటిల్ ఎవరు గెలుచుకున్నారు?
జ.సెయంగ్
7. అమెరికా ఇటీవల ఏ యాప్‌ను నిషేధించింది?
జ. టిక్‌టాక్
8. భారత్ ఇటీవల ప్రపంచంలో ఎన్ని వంతు అతిపెద్ద కాఫీ ఉత్పత్తిదారుగా నిలిచింది?
జ. 7వ
9.. ఉత్తరాఖండ్ రాష్ట్రం కార్బన్ న్యూట్రాలిటీ సాధించేందుకు ఏ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంది?
జ.ఐస్‌లాండ్
10.ఇటీవల భారతదేశంలో మొదటి ఏ-1 ఆధారిత కోర్టు ఏ నగరంలో ప్రారంభించబడింది?
జ. న్యూఢిల్లీ
11. 2025 క్షిపణి పరీక్షలో డీ ఆర్డీవో ఏ రకం కొత్త క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది?
జ.ప్రళయ
12. భారతదేశంలో తొలి గ్రీన్ హైడ్రోజన్ రిఫైనరీ ఏ కంపెనీ ప్రారంభించింది?
జ. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్
13.ఏ భారతీయ రాష్ట్రం ఇటీవల 'యువా ఉత్సవ్' ప్రారంభించింది?
జ. ఉత్తర ప్రదేశ్
14.ఇటీవల ఏ దేశం భారతీయ భక్తులకు వీసా మినహాయింపును ప్రకటించింది?
జ. ఇండోనేషియా
15. 'సీ లెవల్ రైజ్ మానిటరింగ్ సిస్టమ్' ఏ సంస్థ అభివృద్ధి చేసింది?
జ. ఇస్రో
16. 2025 ఫిఫా అండర్-20 ప్రపంచకప్‌కు ఆతిథ్యమివ్వనున్న దేశం ఏది?
జ. బ్రెజిల్
17. ఇటీవల భారతదేశం ఏ దేశంతో కలిసి 'హ్యూమనాయిడ్ మిషన్'ను అభివృద్ధి చేయనుంది?
జ. రష్యా
18. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వాడబడుతున్న పాస్‌వర్డ్ ఏమిటో తెలుసా?
జ. 123456
19. ఇటీవల భారతదేశం ఏ దేశం నుండి 'అంటార్కిటిక్ తేనె'ను దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది?
జ.న్యూజిలాండ్
20.నిధి ఖరే ఇటీవల ఏ మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు?
జ. కొత్త మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ
21. బ్రిటన్ ఆర్థిక మంత్రి పదవికి ఇటీవల ఎవరు రాజీనామా చేశారు?
జ.తులిప్ సిద్ధిఖీ
22. 'వన్ ప్లేట్, వన్ బ్యాగ్' ప్రచారం ఏ నగరంలో ప్రారంభించబడింది?
జ.ప్రయాగ్‌రాజ్
23. ఐఐటి ముంబైతో కలిసి 6 జి ఆప్టికల్ చిప్‌సెట్ అభివృద్ధి చేయడానికి సి-డాట్ ఏ రంగంలో పనిచేస్తుంది?
జ. టెలికమ్యూనికేషన్స్
24. అరుణాచల్ ప్రదేశ్‌లో ఏ కొత్త జంతువు జాతిని కనుగొన్నారు?
జ. కొత్త పాంగోలిన్ జాతి
25.. ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఎక్కడ ప్రారంభించబడింది?
జ. న్యూఢిల్లీ
26. రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల ఏ యాప్‌ను ప్రారంభించారు?
జ. భారత్ రణభూమి దర్శన్ యాప్
27.టీమ్ ఇండియా కొత్త బ్యాటింగ్ కోచ్‌గా ఎవరు నియమితులయ్యారు?
జ. సితాన్షు కోటక్
28.. భారతదేశం మరియు అమెరికా మధ్య ఇటీవల ఏ అంశంపై అవగాహన ఒప్పందం కుదిరింది?
జ. సైబర్ సెక్యూరిటీ సహకారం
29.. భారతదేశం మరియు శ్రీలంక మధ్య 60 స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల కోసం కుదిరిన ఒప్పందం ఏ రంగానికి సంబంధించినది?
జ. విద్య

- డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి
విశాఖ సమాచారమ్ 9553574250

2nd pages11.qxd 5/7/2025 7:37 PM Page 6



# విప్లవజ్యోతి అల్లూరికి ఘన నివాళి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్) బ్యూరో):–** విప్లవ వీరుడు, స్వాతంత్ర్య దీప్తి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని పురస్కరించుకొని, అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, వారి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు, ఇతర అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాభివందనలు సమర్పించి, మౌనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ "స్వాతంత్ర్యం కోసం సాయుధ పోరాటమే మార్గమని నమ్మిన అల్లూరి గారు, బ్రిటిష్ శాసనాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నారు. గిరిజనుల హక్కుల కోసం పోరాడి, వారికి చైతన్యం కలిగించిన ఈ మహానుభావుడు భారత స్వాతంత్ర్య పోరాటానికి మార్గదర్శకుడిగా నిలిచారు. 1924 మే 7న బ్రిటిష్ గోలీలకు బలైపోయినా, ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందన్నారు. డిఎస్పీ శ్రీ బి.మోహనరావు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, గఫూర్, ఎస్సైలు ప్రసాద్, శిరీష, అంజిబాబు, విశ్వనాథం, మదీనా వల్లి, సహా ఇతర అధికారులు, సిబ్బంది పుష్పార్చనలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా, అల్లూరి త్యాగాలెంతో గొప్పవని, స్వాతంత్ర్య పోరాట యోధుల నుంచి ప్రేరణ పొందాల్సిన అవసరం ఉందని పోలీసు శాఖ పునరుద్ఘాటించింది.

# అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ

## పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి/అచ్చుతాపురం, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** అనకాపల్లి నుండి అచ్చుతాపురం నాలుగు లైన్ల రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ముందుగా మునగపాక, హరిపాలెంలో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు. అచ్యుతాపురం జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ కోసం వేసిన టెస్ట్ పైల్‌ను పరిశీలించారు. కొండకర్ల గ్రామంలోని కాంట్రాక్టర్ క్యాంపు కార్యాలయంలో నాణ్యత నియంత్రణ ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మొదట రోడ్డు విస్తరణలో చేపడుతున్న ఎస్ఎన్ డ్రైన్స్, క్లోజ్డ్ ట్రైన్స్, ఇరిగేషన్ కెనాల్స్ కోసం ఆర్ అండ్ బి ఈఈ వేణుగోపాల్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లై ఓవర్ నిర్మాణంలో ఇచ్చిన మార్గదర్శకాలను తు.చ తప్పకుండా అధికారులు పాటించాలని, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ పనులను చేపట్టాలని, కల్వర్టు నిర్మాణాలకై అందుబాటులో ఉన్న ల్యాండ్ గుర్తించి కల్వర్టు నిర్మాణ పనులను చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ వేణుగోపాల్, డి.ఈ రాధాకృష్ణ, మునగపాక మండల రెవెన్యూ అధికారి మహేష్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి వేడుకలు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** మన్యం వీరుడు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం అసెంబ్లీలో నిర్వహించడం జరిగింది అని బిజెపి నాయకులు కాల సుబ్బారావు తెలిపారు. స్థానిక ఆర్డిఓ ఆఫీసులో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నాయకులు పూల దండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ సీనియర్ నాయకులు కాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ దేశ విముక్తి కోసం పోరాడిన వీరుడు అల్లూరి అని మన్యం ప్రజల దినస్థితి గతులు చూసి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విప్లవం మొదలుపెట్టి తెల్లదొర్లకు సింహం గా మారి బ్రిటిష్ వారికి కంటిమీద కుణిక లేకుండా చేశారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం మండల అధ్యక్షులు బొలెం శివ మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్ళ తుపాకీ తూటలకు ఎదురు వెళ్లి తన 27 సంవత్సరాల యుక్త వయసులో వీరమరణం పొందారని ఇప్పుడు ఉన్న యువత అల్లూరి సీతారామరాజు చరిత్ర తెలుసుకొని ఆయన పోరాటాలను తెలుసుకోవాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువమోర్చా నాయకులు అడిగర్ల సతీష్, సీనియర్ నాయకులు చిదాడ నూకేశ్వరరావు, కురచ కామేశ్వరరావు, ముమ్మిడి సత్యనారాయణ, జి బి భద్రం , తదితరులు పాల్గొన్నారు.

# 10 రోజులుగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సమ్మె..!!

● నిమ్మకు నీరెత్తిన వైఖరి లో అధికారులు. ● కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ల సమస్యలపై నాలుగు రోడ్డుల జంక్షన్ వద్ద వినూతనంగా నిరసన ● సమ్మెను తప్పు త్రోవ పట్టించాలని ప్రయత్నాలు ● సమ్మెనుండి వెనుతిరిగని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ (సిహెచ్ఓ)ల సమస్యలు పరిష్కారానికి బుధవారం అనకాపల్లి నాలుగు రోడ్డుల జంక్షన్ వద్ద సమ్మె నిర్వహించడం జరిగింది. ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం ఆరు సంవత్సరాలు దాటిన ప్రతి సిహెచ్ఓ లను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని, ప్రతి సంవత్సరం 5 శాతం ఇంక్రిమెంట్, పని ఆధారత ప్రోత్సాహకాలు, ఈపీఎఫ్ఓ పునరుద్ధరించాలని, డిమాండ్లపై ఈ ఆందోళన నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 28వ తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తున్న సిహెచ్ ఓ లు అనకాపల్లిలో ఈ ఆందోళన నిర్వహించడం జరిగింది. జిల్లా లోని 45 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న సిహెచ్వోలు సమ్మె లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా కోశాధికారి, ఏపీ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ వి.వి. శ్రీనివాసరావు సంపూర్ణ మద్దతును తెలియ జేసి సిహెచ్ ఓ ల న్యాయమైన సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ప్రభుత్వాలు తక్షణమే డిమాండ్లు పరిష్కారానికి చర్చలు జరిపి ప్రజా సేవలు పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఆరోగ్యం రోడ్డున పడిన పట్టించుకొని అధికారులు. గ్రామీణ ఆరోగ్య కార్యక్రమాలు ముందుకు నడిపించిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ను వాళ్ళకి వర్తించవలసిన న్యాయంమైన డిమాండ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# వర్గపోరు తో సర్వ సభ్య సమావేశానికి హాజరు కానీ ఎమ్మెల్యే...!!

● గైరాజారైన మండల ముఖ్య నాయకులు ● తాగు నీటి ఏడ్డది ఉన్న చోట కానరాని బోర్లు ● సొంత ప్రయోజనాలు కోసం నిధులు దుర్వినియోగం ● విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్షం నాయకులు ● వర్గపోరు తో నలిగిపోతున్న క్షేత్ర స్థాయిలో కార్యకర్తలు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలంలో టీడీపీ పార్టీ లో వర్గ పోరు కొనసాగుతుంది. మంగళవారం ఎంపిపి దాకవరపు నాగ జగదీశ్వరి దేవి అధ్యక్షత న బుచ్చయ్యపేట మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు హాజరు కావాల్సి ఉండగా గత టీడీపీ మండల స్థాయి సమావేశం లో ఎమ్మెల్యే వర్గీయులు ఫ్లెక్సీలో టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు ఫోటో లేకుండా చేయడం తో తాతయ్యబాబు వర్గీయులు తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఈ విషయం పై తాతయ్యబాబు అసహనం వ్యక్తం చేసి గ్రూప్ రాజకీయాలు కు పాల్పడితే సహించేది లేదని పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మంత్రి నారా లోకేష్ వరకు ఫిర్యాదు లు వెళ్లాయి. అయిన ఈ వర్గ పోరు మాత్రం యధా విధిగా కొనసాగుతుంది. దీనికి ఉదాహరణ మంగళవారం జరిగిన బుచ్చయ్యపేట మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి హాజరు కావాల్సిన ఎమ్మెల్యే రాజు హాజరు కాలేదు. ఎమ్మెల్యే తో పాటు టీడీపీ మండల ముఖ్య నాయకులు కూడా గైరాజారయ్యారు. దీనికి కారణం మండల పరిషత్ నిధులు అవసరం ఉన్న చోట కాకుండా ఎమ్మెల్యే వర్గానికి చెందిన నాయకులు సొంత ప్రయోజనాలు కోసం నిధులు దుర్వినియోగం చేస్తున్నారని గ్రామాల్లో ఎంపీటీసీ లు, సర్పంచ్ లు ఆవేదన చెందుతున్నారు. మండలం లో చాలా గ్రామాల్లో వాస్తవం గా తాగునీటి ఎద్దడి ఉన్న చోట కాకుండా నాయకులు తమ పేరు కోసం తమకు నచ్చిన వారికి బోర్లు మంజూరు చేశారని ఈ విషయమై సర్పంచ్ లు, ఎంపీటీసీ నిలదీస్తారని సర్వ సభ్య సమావేశానికి హాజరు కాకుండా ఎమ్మెల్యే అండ్ కో సమావేశానికి హాజరు కాకుండా దుమ్మా కొట్టారని ప్రతిపక్ష నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. మండలంలో ఈ వర్గ పోరు ఏ స్థాయి కి చేరుకుంటుందో తెలియక క్షేత్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. ఇదే పరిస్థితి నియోజకవర్గం లో రెండు వర్గాలు మధ్య కొనసాగితే మరి కొన్ని నెలలు లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కి ప్రతికులా పరిస్థితులు ఏర్పడి పట్టు కోల్పోయే ప్రమాదం ఉందని, కరవమంటే కప్పకి కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా సాగుతున్న వర్గపోరు లో ఏ వర్గం లో ఉండాలో తెలియక గందరగోళం లో కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

# 20న ఉపాధి కూలీలు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న



**దేవరపల్లి, (విశాఖ సమాచారమ్):–** ఉపాధి హామి చట్టం పరి రక్షణకు పెండింగ్ బకాయిలు చెల్లించాలని కనీస వేతనం 600 రూ ,,, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తు ఉపాధి హామీ కూలిలు ఈనెల 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం మారేపల్లి రైవాడ పెదనందిపల్లి చిననందిపల్లి కాశిపురం గ్రామాల్లో పని ప్రదేశాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి మాట్లాడారు, ఊర్లో పనిలేక కడుపు చేత పట్టు కొని వలసలు పోయే వ్యవసాయ కూలిలకు గ్రామీణ ఉపాధిహామీ చట్టమే దిక్కు. ఉపాధి పనులు ఉండ బట్టే డిగ్రీ చదువుకున్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఈ పని కెళ్ళి బతుకుతున్నారని తెలిపారు. పరమాన్నం దొరకక పోయిన కనీసం ఆకలితో చావకుండా కల్లో, గంజోతాగి బతుకీడుస్తున్నారని తెలిపారు ఇలాంటి చట్టాన్ని కూడా పాలకవర్గాలు సక్రమంగా అమలు చేయకుండా మెల్లమెల్లగా రద్దు చేయాలని చూస్తున్నాయని తెలిపారు.

గతంలో ఉపాధి హామీ పనికి వెళ్ళే వారికి మంచినీళ్ళు, పనిముట్లు, నీడకోసం టెంట్, ఎండాకాలంలో మజ్జిగ, ఒవర్సీస్ ప్యాకెట్లు ఇచ్చేవారు. నేలగట్టిగా ఉంటుంది కాబట్టి సమ్మర్ అలవెన్స్, 5 కి.మీ దాటితే రాను, పోను ఛార్జీలు, ప్రతి వారం పేస్లిప్పు ఇచ్చేవారని ఇప్పుడు ఇవన్నీ తీసేశారని తెలిపారు అడిగితే ప్రతిదానికి పై నుండి నిధులు రావడం లేదని అధికారులు చెబుతున్నారని అన్నారు ఉపాధి పనిలో కూలీలు ఎంత తవ్వితే అంత కూలి వస్తుంది తప్ప రోజు కూలి కాదని తెలిపారు,ఆన్లైన్ మస్టర్లు, ఇన్ని బాధలు పెట్టి పొమ్మన కుండా పొగపెట్టి కూలీలను నానా ఇబ్బందుల పెడుతున్నారని తెలిపారు. ప్రతివారం వేతనాలు ఇవ్వాల్సి ఉండగ 6,7 వారాలు గడిచిన కూలి ఇవ్వడం లేదని తెలిపారు ఎవరిని ప్రశ్నించినా ఢిల్లీ నుండి డబ్బులు రాలేదంటు న్నారని ఆవేదన వ్యక్తంచేశారు లక్షల కోట్లు పెద్దలకు ఇస్తున్న ప్రభుత్వాలు పేదలు పనిచేసే ఉపాధి పనికి మాత్రం నిధులు ఇవ్వపోగ. ప్రతి ఏటా నిధులు తగ్గించడం వల్ల జాబ్ కార్డులు తగ్గి పోతున్నాయని తెలిపారు. కూలీలు చేసే పని తగ్గించి కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులు జేబులు నింపే పనులకు సిమెంట్ రోడ్లు, భవనాలకు డబ్బులు మళ్లించి కూలీలు కడుపులు కొడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.

కూలీలు పోరాడితేనే ఉపాధిహామీ చట్టం వచ్చిందని తెలిపారు కాబట్టి దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూలిలపై ఉందన్నారు. ఈ చట్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2 లక్షల కోట్లు కేటాయించాలని 100 రోజులు చేసిన వారికి అదనంగా 200రోజులు పని ఇవ్వాలని, రోజుకూలి కనీసం రూ.600/– లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్, మంచినీళ్ళు, పనిముట్లు, టెంట్, పేస్లిప్పు, మేట్లకు రూ.5/–లు పారితోషికం ఇవ్వాలి. ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.5 లక్షలు ఇవ్వాలి. క్షేత్రస్థాయి సిబ్బందిపై రాజకీయ వేధింపులు అరికట్టాలి. ఈ డిమాండ్ల పై దేశవ్యాప్తంగా ఈ నెల 20న ఉపాధిపని మానేసి ప్రభుత్వాలకు కూలిలకు నిరసన తెలపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న పిలపునిచ్చారు.

# శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి వర్ధంతి వేడుకలు

**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** సాయిరాం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో మంగళవారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా కార్యక్రమములు నిర్వహించబడినవి. సత్య సాయి సేవా సమితి నర్సీపట్నం మందిర ప్రాంగణం నుండి తెల్లవారుజామున 5 గంటలకు నగర సంకీర్తన చేయబడినది 10 గంటల నుండి రెండు గంటల వరకు శారద నగర్ వేదిక ఫంక్షన్ హాల్ వద్ద మూడువేల మందికి మజ్జిగ సేవ చేయబడినది మజ్జిగ సేవ కార్యక్రమంలో బాలవికాసు పిల్లలు 20 మంది సేవాదళ్ 15 మంది పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి బాలవికాస్ పిల్లలచే స్వామివారి నామ సంకీర్తన శ్లోకములు ఉపన్యాసములు చెప్పబడ్డాయి. 25 మంది బాలికలు 20 మంది బాలురు 4 గురు బాల వికాస్ గురువులు పాల్గొన్నారు. తదుపరి బాల వికాస్ పిల్లల మాతృమూర్తులకు పాదపూజ తో ఈరోజు కార్యక్రమములు పూర్తికాబడినవి. పాద




పూజా కార్యక్రమంలో 35 మంది మాతృమూర్తులు పాల్గొన్నారు. తదుపరి బాలవికాస్ పిల్లలకు సత్యసాయి సేవా సమితి నర్సీపట్నం పెద్దలచే బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ కన్వీనర్ సత్యసాయి సేవా సమితి వారు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడు

## జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):–** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ కొనియాడారు. అల్లూరి వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు., అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో విప్లవ జ్యోతి అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డిఆర్ఓ వై.సత్యనారాయణ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఆర్.ఆర్.సి సుబ్బలక్ష్మి, సిపిఓ బి.రామారావు, డి.ఎల్.డి.ఓ మంజులవాని, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగ శిరీష, ఇన్చార్జి ఏవో వాసు నాయుడు, సెక్షన్ సూపరిండెంట్స్, కలెక్టరేట్ లోని వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అల్లూరి వర్ధంతి



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్న స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బన్న మాట్లాడుతూ, అల్లూరి స్ఫూర్తితో నేటి యువత అన్యాయంపై పోరాడాలని పిలుపునిచ్చారు. అతి పిన్న వయసులోనే బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయిధ పోరాటం చేసిన విప్లవ వీరుడని కొనియాడారు. స్వాతంత్రోద్యమ సమయంలో గిరిజన ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం పోరాడి, ఆ పోరాటంలోనే అసువులు బాసి, మన్య ప్రజల గుండెల్లోనే కాక భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏ బి ఎల్ స్వామి, ఉపాధ్యక్షులు ముత్యాల శివ, కార్యదర్శి సిద్ధ, అధికారి చిన్నీలు, తదితరులు పాల్గొన్నారు.

# నాతవరం పంచాయతీ టీడీపీ అధ్యక్షుడిగా పైల సూరిబాబు



**నాతవరం, (విశాఖ సమాచారమ్):–** నాతవరం పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులుగా పైల సూరిబాబు,ఉపాధ్యక్షుడుగా అపిరెడ్డి కొండబాబు , ప్రధాన కార్యదర్శి లంకా కోటేశ్వరరావు,కార్య నిర్వాహ కార్యదర్శి పొడుగు నాగరాజు ని ఏకగ్రీవంగా గ్రామ నాయకులు మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ అపిరెడ్డి మాణిక్యం,జీవిరెడ్డి రాజుబాబు, బూత్ కన్వీనర్లు ఇటంశెట్టి సీతారాం,శెట్టి గోపి,శెట్టి లోవ,శెట్టి నానాజీ, బంగారు సూరిబాబు, సామర్ల రామారావు, అపిరెడ్డి అప్పలనాయుడు,గ్రామ సీనియర్ నాయకులు అంకంరెడ్డి కొండబాబు,యర్రా కాశీ, శెట్టి నాయుడు,పినిరెడ్డి పండు, చింతకాయల శ్రీను,చిటికెల రాజుబాబు,గొల్లు లోవరాజు, అంకంరెడ్డి శివ, యూత్ సభ్యులు పినిరెడ్డి శ్రీను, అపిరెడ్డి రమేష్,అంకంరెడ్డి అబ్బానాయుడు,పైల శివ టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఎన్నికోవడం జరిగింది. ఈ కమిటీ ఎన్నికకు ముఖ్య పరిశీలకులుగా నాతవరం మండల మండల అధ్యక్షుడు "నందిపల్లి వెంకటరమణ" ,తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ పాల్గొనడం జరిగింది.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో పాలాభిషేకంలో పాల్గొన్న స్పీకర్ దంపతులు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):–** స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ యంత్ర వన ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా 2వ రోజు పాలాభిషేకం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా మంగళవారం, బుధవారం కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని, 8వ తేదీ గురువారం తెల్లవారుజామున 5 గంటల నుండి అయ్యప్ప స్వామికి విశేష పూజలు జరగనున్నట్లు తెలిపారు ఉదయం 6.54 గంటలకు అయ్యప్ప స్వామి మరియు అమ్మవారి నూతన విగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి స్టేడియంలో భారీ అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

2nd pages11.qxd 5/7/2025 7:37 PM Page 7



# రహదారుల విస్తరణ పై పరిశీలన



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):–** విఎంఆర్‌డిఏ ప్రతిపాదించిన బృహత్ ప్రణాళిక రహదారులను క్షేత్ర స్థాయిలో భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుతో కలిసి వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ బుధవారం పరిశీలించారు. భీమిలి శాసనసభ నియోజకవర్గం పరిధిలో పెరుగుతున్న ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా ఏ రోడ్లు విస్తరించాలి, ఎక్కడెక్కడ ఎలైన్మెంట్లను మార్చాలి తదితర అంశాలను చర్చించారు అనంతరం ఎమ్మెల్యే గంటా, చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఆర్ డి పి ఆమోదం పొందిన రహదారులను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించి పూర్తి చేసే విదంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అడవివరం , భీమిలి బీచ్ రోడ్డు, పాత అడవివరం జంక్షన్, సత్తరువు జంక్షన్, ఆనందపురం జంక్షన్, పెద్దిపాలెం జంక్షన్, దొరతోట జంక్షన్, నేరెళ్లవలస జంక్షన్ ల మీదుగా క్షేత్ర స్థాయిలో పర్యటన జరిగింది. జాయింట్ కమిషనర్ కె రమేశ్, ఎస్టేట్ అధికారి దయానిధి, ముఖ్య ప్రణాళిక అధికారిణి శిల్ప అధికారులు సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరికి ఘన నివాళి



**అనకాపల్లి , (విశాఖ సమాచారమ్):–** మన్యం వీరుడుస్వాతంత్ర్య సమర యోధుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలోరైల్వే స్టేషన్ జంక్షన్ లోని ఆయన విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూభారత స్వాతంత్రం పోరాటానికి తన ధైర్యం, త్యాగాలతో కొత్త శక్తి ఇచ్చిన మన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గారి చరిత్ర ను బావి తరాలు వారు తెలుసుకోవాలని తెలుపుతూ ఘన నివాళలు అర్పించారుఈ కార్యక్రమంలో

82 టీడీపీ ఇంచార్జ్ పోలరపు త్రినాథ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, క్షత్రియ సంఘం నాయకులు పెనుమత్స కృష్ణంరాజు, గణపతిరాజు రాజా, నూకాంబిక అమ్మవారు దేవస్థానం డైరెక్టర్ పొలిమేర ఆనంద్, ఆకుల నానాజీ, పైల గోపి, కొమ్మోజు రామకృష్ణ, కాయల ప్రసన్న, పొలిమేర భరణి, ఎస్. భానుచందర్ (అఖి), షేక్ రియాజ్, మణికంఠ, మొల్లి శ్రీను, మళ్ళ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ ప్యాక్టరీ లో మృతి చెందిన అర్జున్ కుటుంబానికి రూ. 50 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** బుచ్చయ్యపేట మండలం ఎల్. బి. పి. అగ్రహారం లో గల పామాయిల్ ప్యాక్టరీ లో బుధవారం అర్జున్ అనే వ్యక్తి ఫ్యాక్టరీ లో పని చేస్తున్న కార్మికుడు కరెంట్ షాక్ కు గురై మృతి చెందాడు. మృతి చేందిన కుటుంబానికి 50 లక్షలు నష్ట పరిహారం, కుటుంబానికి ఫ్యాక్టరీ లో ఉద్యోగం ఇవ్వాలని, ప్యాక్టరి యాజమాన్యం పై కేసు నమాదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేశారు. గతంలో ఈప్యాక్టరిలో అనేక సార్లు ప్రమాదాలు జరిగిన యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా పరిహారం ఇవ్వకుండా చేసారని అన్నారు. ఈప్యాక్టరిలో ఎటువంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా ప్యాక్టరిని నడుపుతున్నారని ప్రభుత్వ వెంటనే యాజమాన్యం చర్యలు తీసుకోని కేసు నమాదు చేసి అదుపులోకి తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం మహోత్సవం





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** పట్టణంలో 1925 లో స్థాపించిన 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం సంఘం ఆధ్వర్యంలో వైశాఖ మాస శుద్ధ దశమి బుధవారం ఆలయంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన మహోత్సవాలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున అమ్మవారి పల్లకి ఊరేగింపు శ్రీ అమ్మవారి నామ భజన సంకీర్తనలతో, మేళ తాళాములతో వైభవంగా తిరువీధి మహోత్సవం జరిగింది. నిత్య ప్రార్థనలు, గోపూజ, శ్రీ నగరేశ్వర స్వామి శ్రీ జనార్ధన్ స్వామి వారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఆలయ ముఖ మండపంలో శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి భక్తులచే బియ్యాభిషేకం, శ్రీ అమ్మవారికి లక్ష మల్లెపూలతో అర్చన, సామూహిక లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం, భారీ అన్న సమారాధన, ఆలయం చుట్టూ వెండి రథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని తో 102 రకాల స్వీట్లు తో ప్రదర్శన జరిగింది,

ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణకుమార్, కార్యదర్శి, కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, భక్తులు తదిరులు పాల్గొన్నారు

# అంధకారంలో బుదిరెడ్లపాలెం గ్రామం

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి
- పేరుకే కరెంటు స్తంభాలకు లైట్లు
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించని అధికారులు





**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** బుచ్చయ్యపేట మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వసూళ్లు పై ఉన్న శ్రద్ధ గ్రామ ప్రజల కరెంటు సమస్య పరిష్కారం పైన లేదని రాత్రి పగలు తేడా లేకుండా అధిక సమయం కరెంటు కోతలతో ఎండాకాలం వేడిమి కి ఉక్కపోత తో ప్రజలు ఇబ్బందులు పడుతున్న వేళ మండలంలోని కోమళ్లపూడి చివర బుద్ధిరెడ్లపాలెం, కృష్ణానగరం, గ్రామాల్లో ప్రజలు అనేకసార్లు వీధిలైట్ల లేక ఉన్న వెలగగా ప్రజలు రాత్రులు సంచరించడానికి భయపడుతున్నారు. ఈ విషయమై ఎన్ని సార్లు విధ్యుత్ అధికారుల కు పంచాయతీ కార్యదర్శి కి, విద్యుత్ శాఖ లైన్మెన్ కి ఫిర్యాదు చేసిన స్పందించకుండా, పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణి లో వ్యవహరిస్తున్నారని గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు స్తంభానికి మూడు నుండి నాలుగు లైట్లు ఉంటాయని అవి వెలిగి దాదాపుగా సంవత్సరం కాలం అవుతుందని గ్రామంలో ప్రతి స్తంభానికి లైట్లు ఉంటాయి కానీ అవి వెలగడం లేదని గ్రామమంతా చీకట్లో ఉందని రాత్రివేళ బయటికి వెళ్లాలంటే భయం భయంగా ఉంటుందని ఏ సందులో ఏ కుక్క ఉంటుందో ఏం చేస్తుందో అనే భయాందోళనకి గురి అవుతున్నారు. టార్చ్ లైట్లు, సెల్ ఫోన్ లైట్లు వేసుకొని వెళ్లవలసిన పరిస్థితి దాపరించిందని గ్రామ ప్రజలంతా విద్యుత్తు అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్, పంచాయితీ అధికారులు కళ్ళు తెరుచుకొని గ్రామంలో ఉన్న ప్రతి స్తంభానికి నాసిరకం లైట్లు కాకుండా మంచివి ఎక్కువుగా వెలుతురుని ఇచ్చే లైట్లు వెయ్యాలని గ్రామ ప్రజలు చేతులెత్తి మొక్కుతున్నారు.

# ప్రభుత్వ నిబంధన పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి జి. అప్పారావు నాయుడు కి వినతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలను నడుపుతూ పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్ పేరు తో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి జి అప్పారావు నాయుడు కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు , కార్యదర్శులు బి .బాబ్జి, జి ఫణింద్ర కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధన ఏ మాత్రం లెక్కచేయకుండా ప్రభుత్వ సెలవు దినాలలో కూడా పాఠశాలలను నడుపుతూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నారని ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలో పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ధనార్జన ధ్యేయంగా భావించి పాఠశాలలను నడుపుతున్నారని. పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలపై అనేకసార్లు గతంలో వినతి పత్రం ద్వారా విన్నవించుకున్న విద్యాశాఖ అధికారులు స్పందించలేదని కనీసం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలపై చర్యలు తీసుకొని ఇటువంటి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అన్నారు లేని ఎడల పెద్ద ఎత్తున విద్యార్థి , విద్యార్థుల తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


# మన్యం వీరుడు అల్లూరికి నివాళి



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):–** అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా మోసయ్యపేటలో అల్లూరి విగ్రహానికి జన విజ్ఞాన వేదిక నాయకులు మారిశెట్టి. వెంకట అప్పారావు మాస్టారు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం 27 సంవత్సరాల వయసులోనే ప్రాణాలను పణంగా పెట్టారని బ్రిటిష్ పాలకులను ఎదిరించి సాయుధ పోరాటం చేసిన మన్యం విప్లవ వీరుడు బ్రిటిష్ పాలకులను గడగడలాడించా రని 1924 మే 7వ తేదీన బ్రిటిష్ వారు కొయ్యూరు ప్రాంతంలో అల్లూరిని పట్టుకొని కాల్చి చంపారని దీంతో స్వాతంత్ర పోరాటానికి స్ఫూర్తిని రగిలించారని గిరిజన ప్రజల హక్కులు మరియు స్వేచ్ఛ కోసం పోరాడి గిరిజన హక్కుల పరిరక్షణ కోసం మన్యం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆనాడే అందరికీ విద్యా అందాలని అనేక కార్యక్రమాలు నిర్వహించారని అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో మన దేశాన్ని కాపాడుకొని దేశ ప్రజలందరకి సమాన అవకాశాలు విద్యా ,వైద్యం, ఉపాధి వంటివి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని వాటి సాధన కోసం ఐక్యంగా పోరాడాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ .రాము, మండల కన్వీనర్ కే. సోమనాయుడు ,యువకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాలకొండ్రాయుడు మృతి టిడిపికి తీరని లోటు

### నివాళులు అర్పించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస రావు, మంత్రులు జనార్దన్ రెడ్డి, రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, (విశాఖ సమాచారమ్):–** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు , మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతి పార్టీకి తీరని లోటని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసరావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు.

బుధవారం రాయచోటి పట్టణంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి మంత్రులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పాలకొండ్రాయుడు మృతి చెందడంతో రాష్ట్రం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది అన్నారు.

పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాలకొండ్రాయుడు ఎంపీగా, ఎమ్మెల్యేగా పార్టీకి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.

మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. పాలకొండ్రాయుడు మరణం రాష్ట్రానికే కాదు టిడిపికి తీరని లోటన్నారు.

ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 10న మెడికల్ క్యాంప్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** అనకాపల్లి రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి భీశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక రైల్వే స్టేషన్ పిడబ్ల్యుఐ ఆఫీస్ వద్దనున్న పెన్షనర్స్ ఆఫీసులో మెడికల్ క్యాంపు, కీళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులకు ఆర్థోపెడిక్ వైద్యులు కేర్ హాస్పిటల్ నుండి, మరియు కళ్ళ పరీక్షల కొరకు, ఆపరేషన్ చేయుటకు కళ్ళ డాక్టర్ విచ్చేస్తున్నారని తెలిపారు. పెన్షనర్ అసోసియేషన్ మీటింగ్ ప్రతి నెల తొమ్మిదో తేదీన జరగవలసి ఉండగా మెడికల్ క్యాంపు విషయమై సమావేశం ఒకరోజు ఆలస్యంగా పదవ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు . కావున రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్, మరియు పెన్షనర్స్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు

# మనందరం సివిల్ డ్రెస్ లో ఉన్న సైన్యం : ప్రజల రక్షణ భాధ్యత మనదే

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):–** యుద్ధ సమయంలో మనందరం సివిల్ డ్రెస్ లో ఉన్న సైన్యంలా విధులు నిర్వహించి ప్రజలను రక్షించే భాధ్యత చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరమలో మాక్ డ్రిల్ పై నిర్వహించిన సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల పెహల్గాంలో జరిగిన దుశ్చటన నేపథ్యంలో భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం నెలకొనే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో భారత ప్రధాని నరేంద్ర మోడీ... యుద్ధం సంభవిస్తే ఎదుర్కొనె విధానాలు, యుద్ధ సమయంలో చేయాల్సిన, చేయకూడని విధులు, రక్షణ భాధ్యతలు గూర్చి దేశ వ్యాప్తంగా బుధవారం సాయంత్రం మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించినట్లు గుర్తు చేసారు. యుద్ధ ప్రాంతాలను మూడు కేటగిరీలలో విభాజించారని, మూడో కేటగిరిలో ఉమ్మడి జిల్లా ప్రధాన కేంద్రం విశాఖపట్నం ఉందని తెలిపారు. యుద్ధం జల, వాయు, భూ మార్గాలలో జరిగే అవకాశం ఉందన్నారు. దానిని ఎదుర్కొనేందుకు, ప్రజలను రక్షించేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనధికార, ఫేక్ వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, అటువంటి వార్తలు ప్రచారం చేసి ప్రజలను భయ బ్రాంతులకు గురి చేయవద్దని కలెక్టర్ కోరారు. అధికార వార్తలను మాత్రమె నమ్మాలని సూచించారు. పంచాయతి శాఖ ద్వారా సరైన సమాచారం సచివాలయ స్థాయి వరకు విస్తరింప జేయాలని సూచించారు. ఇంజినీరింగ్, ఆర్టిసి విభాగాలు ప్రోక్లైనర్లు, జేసిబిలు ఇతర అవసరమైన పరికరాలు సిద్ధం చేసుకోవాలన్నారు. మానవ వనరులు ప్రమాదంలో చిక్కుకుంటే వారికి సరైన వైద్య అందించడానికి వైద్య శాఖ సిద్ధంగా ఉండాలన్నారు. సందర్భాన్ని బట్టి విధ్యుత్ ఆఫ్ అండ్ ఆన్ చేసే విధంగా విధ్యుత్ శాఖ సిద్ధం కావాలన్నారు. సురక్షిత ప్రాంతాలను గుర్తించాలని, విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి సిద్ధం కావాలని సూచించారు. సివిల్ మరియు యూనిఫాం సేవల మధ్య పరస్పర సహకారం, సమన్వయ0 ఉండాలన్నారు. సమాచారం అందించడం, సురక్షితంగా బయట పడటం, ప్రమాదం నుండి కాపాడటం మొదలగు అంశాలపై ప్రణాళికతో అవగాహన కలిగించాలన్నారు. ఇటువంటి ఆపత్సమయంలో మీడియా మరింత అప్రమత్తంగా ఉండాలని, ఫేక్ న్యూస్, అనదికార వార్తలు ప్రసారం కాకుండా భాధ్యత వహించాలని కోరారు. ముఖ్యంగా అటువంటి సమయంలో ఎమోషన్ల నుండి బయట పదాలని, పేనిక్ కావద్దని సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో వచ్చిన ప్రతి వార్తను చెక్ చేయకుండా ఫార్వార్డ్ చేయొద్దని కోరారు. మనందరం బలంగానే కాదు, ఐక్యంగా ఉండాలని ఎస్పి సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ట్రైనీ కలెక్టర్, కనల చిరంజీవి నాగ వెంకట సాహిత్, డి ఆర్ ఓ కె. పద్మలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని విద్యా ప్రయోగ శాలగా మార్చొద్దు!

### పాఠశాలల పునరవ్యవస్తీకరణ ను వ్యతిరేకస్తూ 12 వ తేదీన జిల్లా స్థాయి ధర్నా
### యుటిఎఫ్ జిల్లా ఉద్యమ శిక్షణా తరగతుల్లో వక్తలు పిలువు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** అనకాపల్లి పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయం లో జరిగిన యుటిఎఫ్ శిక్షణా తరగతుల్లో రాష్ట్ర కార్యదర్సులు సుర్ల మురళిమోహన్, కిషోర్ మరియు డి. రాము మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను విద్యా ప్రయోగశాల గా మార్చొద్దని ప్రభుత్వాన్ని కోరారు అలాగే పాఠశాలల పునరవ్యవస్తీకరణ లో అసంబద్దాలను వ్యతిరేకస్తూ ఈ నెల 12 వ తేదీన జిల్లా స్థాయి ధర్నా లో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరు రకాల పాఠశాలలుగా విభజిస్తే, ప్రస్తుత ప్రభుత్వం వాటిని తొమ్మిది రకాల పాఠశాలలుగా విభజించి ప్రజలను గందరగోళ పరిస్థితులలోనికి నెట్టి వేస్తుందని వారు విమర్శించారు. రాష్ట్ర ఉన్నతాధికారులు జీవో 117 ను రద్దు చేసామని చెబుతూనే, ఆ జీవో లో ఉన్న ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ని కొనసాగించడం తగదని వారన్నారు. హై స్కూల్స్ లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:40 గా ఉండాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో 1:20 గా ఉండాలన్నారు. అలాగే యుపి పాఠశాలలను ఎత్తి వేయడ%శీ% వలన పల్లె ప్రజలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది కాబట్టి వాటిని అలాగే కొనసాగించాలని కోరారు. 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా మార్చాలాన్నారు.

అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు 12 వ వేతన సవరణ కమీషన్ వేసి, 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేసారు. పై సమస్యల సాధన కోసం ఈ నెల 12 వ తేదీన జిల్లా స్థాయి ధర్నా చేపడతామని తెలియపరిచారు.

ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్, గౌరవాధ్యక్షులు పంపనబోయిన వెంకట్రావ్, సహాధ్యక్షులు రొంగళి అక్కునాయుడు, కోశాధికారి జోగా రాజేష్, కార్యదర్సులు గుత్తుల సూర్య ప్రకాష్, పొలిమేర చంద్రరావు, శేషుకుమార్, మాకిరెడ్డి రాజునాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.వి. అప్పారావు మరియు అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆ మూడు ఓవర్లే ముంబయిని ఓడించాయి



**ఇంటర్నెట్ డెస్క్:** లక్ష్యం 156 పరుగులు. టీ20ల్లో ఇదేమీ పెద్ద కష్టం కాదు. కానీ, బౌలింగ్‌కు అనుకూలించే పిచ్‌పై కఠినమే. అందుకు తగినట్టుగానే ముంబయి ఇండియన్స్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ ఎటాక్‌ను మొదలుపెట్టారు. కానీ, వర్షం కారణంగా మ్యాచ్ ఫలితం మలుపులు తిరిగి చివరికి గుజరాత్ టైటాన్స్ వైపే విజయం వచ్చి చేరింది. మొదట్లో అదరగొట్టిన ముంబయి ఆఖరికి ఓడిపోవడానికి కారణం మూడు ఓవర్లు మాత్రమే. దీంతో ముంబయి వరుస ఆరు విజయాలకు గుజరాత్ చెక్ పెట్టినట్లైంది.

**తొలి స్టేప్.. 8వ ఓవర్.. కెప్టెనే ముందుండి..**

ముంబయి బౌలర్లు ట్రెంట్ బౌల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా, దీపక్ చాహర్ కట్టుదిట్టంగా బంతులేయడంతో పవర్ ప్లే ముగిసేసరికి గుజరాత్ స్కోరు 29/1. తర్వాత (7వది) ఓవర్‌లో దీపక్ చాహర్ 11 పరుగులు ఇచ్చాడు. దీంతో గుజరాత్ ఏడు ఓవర్లకు 40/1తో ఉంది. అప్పటికే వర్షం పడుతుందేమోనని అనిపించింది. డక్‌వర్త్‌లూయిస్ పద్ధతి ప్రకారం గుజరాత్ 46/1 ఉండాలి. అంటే ఆరు పరుగులు వెనకబడి ఉంది. ఈ క్రమంలో బౌలింగ్‌కు వచ్చిన ముంబయి కెప్టెన్ హార్దిక్ పాండ్య సుదీర్ఘమైన ఓవర్ సంధించాడు. మొదటి మూడు బంతులకు ఆరు పరుగులు ఇచ్చిన పాండ్య.. తర్వాత ఒక సిక్స్, రెండు నోబాల్స్, మూడు వైడ్లతో కలిపి ఆ ఓవర్‌లో ఏకంగా 18 పరుగులు సమర్పించాడు. ఇదే గుజరాత్ ఇన్నింగ్స్‌కు ఊపిరిపోసింది. డక్‌వర్త్‌లూయిస్ ప్రకారం 8 ఓవర్లకు 53/1 ఉంటే చాలు. కానీ, గుజరాత్ అప్పటికే 58/1 స్కోరు సాధించింది.

**సెకండ్ స్టేప్.. మార్చేసిన 13వ ఓవర్**

ఆ తర్వాత ముంబయి బౌలర్లు మళ్లీ కట్టుదిట్టంగా బంతులేసి గుజరాత్ ను కట్టడి చేసేందుకు ప్రయత్నించారు. కీలకమైన జాస్ బట్లర్ (30)ను అశ్విని కుమార్ ఔట్ చేశాడు. ఈ సమయంలో వర్షం భారీగా మ్యాచ్ రద్దై ఉంటే ముంబయికి రెండు పాయింట్లు కలిసొచ్చేవి. ఎందుకంటే అప్పటికి గుజరాత్ స్కోరు 12 ఓవర్లకు 79/2. ఎందుకంటే డ/లూ పద్ధతి ప్రకారం 84 పరుగులు చేసి ఉండాలి. ఎప్పుడైతే బట్లర్ ఔటై రూథర్‌ఫోర్డ్ వచ్చాడో గుజరాత్ పరిస్థితి మారిపోయింది. 13వ ఓవర్ తొలి మూడు బంతులకు ఒక్క పరుగూ రాలేదు. ఆ తర్వాత వైడ్ ఇచ్చిన విల్ జాక్స్‌కు రూథర్‌ఫోర్డ్ వరుసగా రెండు ఫోర్లు, సిక్స్‌తో చుక్కలు చూపించాడు. ఒక్కసారిగా మ్యాచ్ స్వరూపం మారిపోయింది. గుజరాత్ ముందుకు దూసుకుపోయింది. 14వ ఓవర్‌లోనూ 13 పరుగులు వచ్చేశాయి. ఆ తర్వాత వర్షం పడటంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. ఒకవేళ అప్పుడే రద్దైనా జీటీదే విజయం. దాదాపు అరగంట తర్వాత మళ్లీ మ్యాచ్ పునఃప్రారంభమైంది.

**థర్డ్ స్టేప్.. ఆఖరి ఓవర్ ఇలా..**

15వ ఓవర్ నుంచి 18వ ఓవర్ వరకు కేవలం 25 పరుగులే ఇచ్చిన బుమ్రా, బౌల్ట్ నాలుగు వికెట్లు తీసి ముంబయిని మంచి స్థితిలో ఉంచారు. 19వ ఓవర్ వేసే సమయంలో భారీ వర్షం వచ్చేసింది. అప్పటికే గుజరాత్ ఐదు పరుగులు వెనకబడి ఉంది. పాపం ముంబయికి కలిసిరాలేదు. వర్షం తగ్గడంతో 19 ఓవర్లకు 147 పరుగులను టార్గెట్‌గా నిర్దేశించారు. అంటే ఆరు బంతుల్లో 15 పరుగులు గుజరాత్ లక్ష్యం. అప్పటికే స్లో ఓవర్ రేట్ కారణంగా ముంబయి ఓ ఫీల్డర్‌ను ఇన్నర్ రింగ్‌లోనే ఉంచుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. తొలి మూడు బంతుల్లోనే సిక్స్, ఫోర్ సహా 11 పరుగులను దీపక్ చాహర్ ఇచ్చేశాడు. నాలుగో బంతిని నోబాల్‌గా సంధించాడు. ఫ్రీహిట్ వచ్చేసింది. కానీ, తెవాతియా సింగిల్ మాత్రమే కొట్టగలిగాడు. దీంతో స్కోర్లు సమమయ్యాయి. అంటే చివరి రెండు బంతుల్లో ఒక్క పరుగు చేస్తే చాలు. ఐదో బంతికి కోయిట్జీని దీపక్ ఔట్ చేశాడు. చివరి బంతికి ఏమైనా మ్యాజిక్ జరుగుతుందా? అని ముంబయి అభిమానులు ఆశించారు. కానీ, అర్షద్ ఖాన్ సింగిల్ తీసి గుజరాత్‌కు విజయాన్ని అందించాడు. అయితే, రనౌట్ చేసే అవకాశం చేజారడంతో ముంబయి మ్యాచ్ కూడా కోల్పోవాల్సి వచ్చింది.

# ఎవరి వద్ద ఎన్ని ఆయుధాలు.. ఎంత సైన్యం?



## భారత్, పాక్ మధ్య యుద్ధ వాతావరణం నేపథ్యంలో సర్వత్రా ఆసక్తి

**ఢిల్లీ:** భారత్, పాక్ మధ్య ఒక వేళ యుద్ధం అనివార్యమైతే ఏ దేశం దగ్గర ఎన్ని ఆయుధాలున్నాయి, ఎంత సైన్యముంది? అనే విషయాలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై వైమానిక దాడులు చేపట్టింది. భారత సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ దాడుల తరువాత భారత్, పాక్ అంతర్జాతీయ సరిహద్దు వెంట పాక్ ఆర్మీ రెచ్చిపోయి కాల్పులకు తెగబడిరది. ఈ కాల్పులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో రెండు దేశాల మధ్య యుద్ధానికి తొలి అడుగులు పడినట్లు తెలుస్తోంది. మరోవైపు భారత్ బుధవారం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించింది. యుద్ధం వంటి అత్యవసర పరిస్థితుల్లో పౌరులు ఎలా స్పందించాలనే విషయంపై అవగాహన కల్పించింది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల బలం ఎంత? ఏ దేశం వద్ద ఎన్ని ఆయుధాలున్నాయి? ఎవరెవరు ఎంతెంత సైనిక వ్యయం చేస్తున్నారనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆ విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**భారత త్రివిధ దళాల బలం**

గ్లోబల్ ఫైర్ పవర్ వెబ్ సైట్ ప్రకారం.. 2025 మిలటరీ ర్యాంకింగ్‌లలో భారతదేశం పాకిస్థాన్ కంటే ముందుస్థానంలో ఉంది. అంతర్జాతీయ సైనిక శక్తికి సంబంధించి 145 దేశాల జాబితాలో భారత్ 4వ స్థానంలో ఉంటే పాకిస్తాన్ 12వ స్థానంలో ఉంది. ఇక భారత్ వద్ద దాదాపు 22 లక్షలకు పైగా సైన్యం ఉన్నట్లు గ్లోబల్ ఫైర్ పవర్ పేర్కొంది. అలాగే, 4,201 యుద్ధ ట్యాంకులు, దాదాపు లక్షా 50 వేల ఆర్మర్డ్ వెహికల్స్, 100 సెల్ఫ్ ప్రొపెల్డ్ ఆర్టిలరీ, 3,975 టోవ్డ్ ఆర్టిలరీ ఉన్నాయి. దీంతో పాటు మల్టీ బారెల్ రాకెట్ ఆర్టిలరీ 264 ఉన్నాయి.

భారత వాయుసేన వద్ద 3 లక్షల 10 వేల మంది బలగం ఉంది. అలాగే, 2,229 విమానాలుండగా.. వాటిలో 513 ఫైటర్ విమానాలు, 270 రవాణా విమానాలు, 130 అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, 351 శిక్షణ విమానాలు, ఆరు ట్యాంకర్ ఫ్లీట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లున్నాయి. అంతేకాదు, భారత సైన్యానికి చెందిన మూడు విభాగాల దగ్గర 899 హెలికాప్టర్లున్నాయి. వాటిలో 80 అటాక్ హెలికాప్టర్లు ఉన్నాయి.

ఇక భారత నౌకాదళం దగ్గర చూసుకుంటే.. లక్షా 42 వేల మంది సెయిలర్లు ఉన్నారు. అలాగే, రెండు విమాన వాహక నౌకలు సహా మొత్తం 293 నౌకలుండగా.. వాటిలో 13 డిస్ట్రాయర్లు, 14 ఫ్రిగేట్లు, 18 సబ్‌మెరైన్లు, 18 కర్వెట్టీలు ఉన్నాయి. భారత ఆర్మీ పరిధిలో 311 ఎయిర్‌పోర్టులు, 56 పోర్టులు ఉన్నాయి.

**పాకిస్థాన్ త్రివిధ దళాల బలం:**

గ్లోబల్ ఫైర్ పవర్ ప్రకారం.. పాకిస్తాన్ సైన్యంలో దాదాపు 13 లక్షల 11 వేల మంది సైనికులు ఉన్నారు. లక్షా 24 వేల మంది నౌకాదళ సిబ్బంది, 78 వేల వైమానిక సిబ్బంది ఉన్నారు. ఇక పాకిస్థాన్ దగ్గర మొత్తం 1,399 ఎయిర్ క్రాఫ్ట్‌లుండగా.. వాటిలో 328 ఫైటర్ జెట్లు, 90 ఎటాక్ టైప్స్, 64 ట్రాన్స్‌పోర్ట్ విమానాలు, 565 ట్రైనర్లు, 4 ట్యాంకర్ ఫ్లీట్లు, 373 హెలికాప్టర్లు(ఇందులో 57 ఎటాక్ హెలికాప్టర్లు) ఉన్నాయి. అలాగే, 2,627 ట్యాంకులు, 662 సెల్ఫ్ ప్రొపెల్లడ్ ఆర్టిలరీ, 2,629 టోడ్ ఆర్టిలరీ, 600 మల్టీబ్యారల్ ఆర్టిలరీ ఉన్నాయి. ఇక పాకిస్తాన్ నౌకాదళం దగ్గర మొత్తం 121 యుద్ధ నౌకలున్నాయి. వాటిలో 9 ఫ్రిగేట్లు, 9 కార్వెట్టులు, 8 సబ్‌మెరైన్లు, 69 పెట్రోల్ నౌకలున్నాయి. పాకిస్తాన్ ఆర్మీ పరిధిలో మూడు పోర్టులు మాత్రమే ఉన్నాయి. దీంతో పాటు 116 ఎయిర్‌పోర్టులు, 60 మర్చంట్ మెరైన్ ఫ్లీట్లు ఉన్నాయి.

స్వీడిష్ థింక్ ట్యాంక్ స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ˉIˉRI) ప్రకారం.. భారత్ దగ్గర 172 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా.. పాకిస్తాన్ దగ్గర 170 ఉన్నాయి. ఇక రెండు దేశాలు ఎన్ని అణు ఆయుధాలను కలిగి ఉన్నాయనే దానిపై స్పష్టత లేదు. కాగా చైనా వద్ద మాత్రం 500 వరకు అణ్వాయుధాలున్నట్లు సమాచారం.

**రెండు దేశాల దగ్గర ఎన్ని డ్రోన్లు ఉన్నాయంటే?**

గతేడాది నుంచి ఇరు దేశాలు తమ డ్రోన్ల సంఖ్యను భారీగా పెంచుకున్నాయి. భారత్‌తో పోలిస్తే పాకిస్తాన్ దగ్గర తక్కువ డ్రోన్లు ఉన్నాయి. కానీ, పాకిస్తాన్ దగ్గర అనేక రకాల సామర్థ్యం ఉన్న 10 నుంచి 11 రకాల డ్రోన్లు ఉన్నట్లు సమాచారం. టర్కీ, చైనా నుంచి పాకిస్తాన్ డ్రోన్లు దిగుమతి చేసుకుంటోంది. జర్మనీ, ఇటలీ నుంచి కూడా పాకిస్తాన్ డ్రోన్లు కొనుగోలు చేసింది. బరాఖ్, శహపర్ వంటి డ్రోన్లను కూడా పాకిస్తాన్ తయారుచేస్తోంది. టర్కీకి చెందిన అధునాతన బైరాక్తర్ డ్రోన్లు టీబీ2, ఎకెంజీ పాకిస్తాన్ దగ్గర ఉన్నాయి. 'వాంగ్ లాంగ్ 2' సీహెచ్ 4 వంటి డ్రోన్లను కూడా చైనా నుంచి పాకిస్తాన్ కొనుగోలు చేసింది. ఇక 3.5 బిలియన్ డాలర్ల విలువైన ప్రిడేటర్ డ్రోన్లు కొనుగోలు చేయడానికి భారత్ గత ఏడాది అక్టోబరులో అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ప్రిడేటర్ డ్రోన్లను ప్రపంచంలో అత్యంత ప్రమాదకర డ్రోన్లుగా భావిస్తారు. వీటితో పాటు 500 మిలియన్ డాలర్ల విలువైన బాంబులు, లేజర్ గైడెడ్ మిస్సైల్స్ కూడా భారత్ కొనుగోలు చేయనుంది. ఆ డ్రోన్లతో నిర్దేశిత లక్ష్యాలను ఛేదించవచ్చు.

# ‘ఆపరేషన్ సిందూర్’పై ప్రపంచ నేతల స్పందన




**ఇంటర్నెట్ డెస్క్:** ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో పాకిస్థాన్ ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పహల్గాం ఘటనకు ప్రతీకార చర్య చేపట్టింది. ఇందులోభాగంగా మంగళవారం అర్ధరాత్రి 1:44 గంటలకు పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం మెరుపు దాడులు చేపట్టింది. దీనిపై ప్రపంచ నేతలు స్పందిస్తున్నారు. ఇరుదేశాలు ఉద్రిక్తతలు తగ్గించుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. ఈ దాడులు త్వరగా ముగిసిపోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. మరోవైపు భారత సైనిక చర్యల గురించి భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ అమెరికా సలహాదారు మార్క్ రూబియోతో మాట్లాడారు.

“దీనికి వీలైనంత త్వరగా ముగింపు పలకాలి. రెండు శక్తిమంతమైన దేశాల మధ్య యుద్ధం ఎవరూ కోరుకోరు. భారత్, పాక్‌లకు ఎంతో చరిత్ర ఉంది. వీటి మధ్య ఎన్నో ఉద్రిక్తతలు ఉన్నాయి. అయితే ప్రపంచానికి శాంతి కావాలి. ఘర్షణలు వద్దు” – అమెరికా అధ్యక్షుడు ట్రంప్

‘భారత్, పాక్ రెండూ దాయాది దేశాలు. ఇవి రెండూ చైనాకు పొరుగు దేశాలే. చైనా అన్నిరకాలుగా ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తుంది. శాంతి, స్థిరత్వంతో భవిష్యత్తు ప్రయోజనాల కోసం వ్యవహరించాలని ఇరు దేశాలను కోరుతున్నాం. ప్రశాంతంగా ఉంటూ సంయమనం పాటించాలి. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలను దూరంగా ఉండాలని భారత్, పాకిస్థాన్‌లను కోరుతున్నాం” – చైనా

“ఆత్మ రక్షణ కోసం భారత్ దాడి చేస్తోంది. అమాయకులపై దాడి చేసి దాక్కోవడం కుదరదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకోవాలి. భారత్‌కు మా మద్దతు ఉంటుంది” – భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్

“భారత్– పాకిస్థాన్‌ల మధ్య పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాం. శాంతియుత పరిష్కార దిశగా చర్చలు జరపాలి” – అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో

“రెండు దేశాల సైనికులు సంయమనం పాటించాలి” – ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్

“భారత్–పాక్ మధ్య ఘర్షణలను ప్రపంచం భరించలేదు. సంయమనం పాటించాలి. ఉద్రిక్తతలు తగ్గించుకోవాలి. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలి” – యూఏఈ ఉప ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్

# విలక్షణ నటుడు జయప్రకాశ్

## నేడు జయంతి సందర్భంగా..



నటుడు కాకముందు టీచర్ జయప్రకాశ్ రెడ్డి.. పిల్లలకు హోమ్ వర్క్ ఇచ్చారు. సినిమాల్లోకి వచ్చాక యాక్టర్ జయప్రకాశ్ రెడ్డి... పాత్రలు బాగా చేయడానికి హోమ్ వర్క్ చేశారు. ప్రతీ పాత్రకు హోమ్ వర్క్ ముఖ్యమనేవారు. కామెడీ – సీరియస్ రెండూ భిన్న ఎమోషన్లు. ఎలా కలుస్తాయి? జేపీకి కుదిరింది. రెంటినీ కలిపారు. ప్రేక్షకులను భయపెట్టారు... నవ్వించారు. తెరపై ‘ప్రతి నాయకుడి’గా కనిపించినా.. తన నటనతో ప్రతి ఇంటికి దగ్గరైన నటుడయ్యారు.

జేపీ తండ్రి సాంబిరెడ్డికి నాటకాలంటే పిచ్చి. నటుడు కూడా. ఇంట్లోనే విపరీతమైన ప్రోత్సాహం ఉండటంతో నాటికలు రాయడం, వేయడం వైపు అడుగులేశారు జేపీ. స్కూల్ రోజుల్లో రుద్రమదేవి నాటికలో అంబదేవుడు అనే సామంతరాజు వేషం వేశారు. అదే జేపీ తొలి వేషం. చిన్న పాత్ర అయినా రెండు పద్యాలు పడ్డాయి. ఆయన పద్యం పూర్తి చేసేసరికి చప్పట్లు పడ్డాయి. తొలి వేషాన్నే డిస్టింక్షన్‌లో పాసయ్యారు జేపీ.

**యాస మీద ధ్యాస**

కర్నూలు జిల్లా శిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లెలో సామ్రాజమ్మ, సాంబి రెడ్డి దంపతులకు 1946 మే 8న జన్మించారు జేపీ. సాంబిరెడ్డి పోలీస్ ఉద్యోగి. తండ్రి ఉద్యోగరీత్యా బదిలీలు కావడంతో ప్రాంతానికో యాస ఉండటం, అవి గమ్మత్తుగా ఉండటం జేపీలో ఉత్సుకతను పెంచాయి. ఎక్కడికెళ్తే అక్కడి యాసను ఇట్టే పట్టేయడం అలవాటు చేసుకున్నాడు. కడప, కర్నూల్, ప్రొద్దుటూర్, అనంతపురం, గుంటూర్, నల్గొండ.. ఇలా ఉద్యోగం నిమిత్తం తండ్రికి అయిన బదిలీలన్నీ జేపీకి ఉపయోగపడ్డాయి. స్కూల్ చదువులన్నీ సీమ ప్రాంతంలో పూర్తి చేసిన జేపీ కాలేజీ చదువులన్నీ గుంటూరులో చేశాడు.

**కొత్త కెరీర్‌కి అన్‌లాక్**

జేపీ నటుడిగా మారే టర్న్ నల్గొండలో జరిగింది. జేపీ శిష్యుడు ఓ పత్రికను స్థాపించారు. అందులో భాగంగా ఓ పెద్ద సభ ఏర్పాటు చేసి, దర్శకుడు దాసరి నారాయణరావును అతిథిగా ఆహ్వానించారు. జేపీని ఒక నాటకం కూడా ఆడాలన్నాడు ఆయన శిష్యుడు. సరే అనుకున్నారంతా. కానీ దాసరికి ఏదో పని ఉండి త్వరగా వెళ్లిపోవాలనుకున్నారు. ఆ విషయం తెలిసి, మైక్ అందుకున్న జేపీ, ‘మా నాటకాన్ని పూర్తిగా అస్వాదించి వెళ్తారనే అనుకుంటున్నాం’ అని దాసరిని లాక్ చేశారు. ఇది తన కొత్త కెరీర్‌ను అన్‌లాక్ చేస్తుందని ఆ నిమిషం జేపీకి తెలియదు. ‘భలే ఫిట్టింగ్ పెట్టావయ్యా. మొదటి పావుగంటా చూస్తా’ అన్నారు దాసరి. అయితే నాటకంలో నిమగ్నమై గడియారాన్ని చూసుకోవడం కూడా మర్చిపోయిన దాసరి చివరి వరకూ ఉన్నారు. ‘నువ్వుండాల్సింది సినిమాల్లో. నిన్ను సినిమాల్లోకి తీసుకెళ్తాను’ అని జేపీని అభినందించారు కూడా. వారం తిరగ్గానే రామానాయుడు స్టూడియోస్ నుంచి వేషం ఉందని ఫోన్.

**సినిమా ప్రయాణం**

రామానాయుడు నిర్మించిన ‘బ్రహ్మపుత్రుడు’ (1988) సినిమాలో తొలిసారి నటుడిగా స్క్రీన్ మీద కనిపించారు జేపీ. ఆ తర్వాత ‘బొబ్బిలిరాజా, ప్రేమఖైదీ’ ఇలా వరుస వేషాలు వేస్తూ వచ్చారు. కానీ ఆర్థికంగా నిలదొక్కుకునేంత సంపాదన లేదు. అప్పటికి ఓ కుమార్తె కూడా ఉంది జేపీకి. పిల్లలు పెద్దవాళ్లవుతున్నారు. కొన్ని అప్పులు కూడా మిగిలాయి. అరకొర సంపాదనతో బండి నడపడం కష్టమని గుంటూరు బండెక్కేశారు. టీచర్‌గా పిల్లలకు చదువు చెప్పడంలో పడిపోయారు. ఇలా నాలుగైదేళ్లు గడిచాయి. ఆ తర్వాత ఏదో పని మీద హైదరాబాద్‌లో అనుకోకుండా మళ్లీ రామానాయుడ్ని కలవడం జరిగింది. అప్పుడు ‘ప్రేమించుకుందాం రా’ సినిమాలో రాయలసీమ ఫ్యాక్షనిస్ట్ పాత్ర ఆఫర్ చేశారు రామానాయుడు. అమ్రీష్ పురి, నానా పటేకర్.. ఇంకా ఎవరెవర్నో ఆ పాత్రకు అనుకున్నారు. కానీ జేపీకి కుదిరింది.

పాత్ర బాగా పండాలంటే ఏం చేయాలని ఆలోచించిన జేపీకి డైలాగులు రాయలసీమ యాసలో చెబితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆ ఆలోచన చిత్రరచయితలు పరుచూరి బ్రదర్స్‌తో పాటు అందరికీ నచ్చింది. వెంటనే సీమ ప్రాంతంలో మారుమూల ఊళ్లల్లో కొన్నిరోజులు తిరిగి యాస మీద ఇంకా పట్టు సాధించారు. తెలియని పదాలను టేప్ రికార్డర్‌లో రికార్డ్ చేసుకున్నారు. పరుచూరి సోదరులనుంచి డైలాగ్స్ ముందే తెప్పించుకుని వాటిని యాసలోకి మార్చుకుని, ప్రాక్టీస్ చేసి నటించారు జేపీ. సినిమా సూపర్ హిట్. ఆ తర్వాత ‘శ్రీరాములయ్య, సమరసింహారెడ్డి’ ఇలా వరుస హిట్లు. ఇక కెరీర్ బాగుందని టీచర్ పదవికి రాజీనామా చేసి దృష్టంతా సినిమా మీదే పెట్టాలని నిశ్చయించుకున్నారు. శ్రీను వైట్ల ప్రతి సినిమాలోనూ జేపీ పాత్ర ఉంటుంది. వాటిలో ‘ఢీ’ ఒకటి. డైలాగ్ డెలివరీతో ఆకట్టుకునే జేపీ ఈ సినిమాలో ఒక్క డైలాగ్ లేకున్నా సైగలతో ప్రేక్షకుల్ని నవ్వించారు. తెలుగులో 300కి పైనే సినిమాల్లో నటించారు. తమిళ, కన్నడ సినిమాల్లోనూ కనిపించారు. ‘జంబలకిడి పంబ’లో అల్లరి పిల్లాడిగా, ‘సమరసింహారెడ్డి’లో క్రూరమైన ఫ్యాక్షనిస్ట్‌గా, ‘సొంతం’లో గులాబీ అనే కామెడీ దొంగగా, ‘ఎవడిగోల వాడిది’లో టవల్ మీదే కనిపించే బండ్రెడ్డి.. ఇంకా ‘నువ్వొస్తానంటే నేనొద్దంటానా?’, రెడీ, కిక్, ఊసరవెల్లి, నాయక్ వంటి సినిమాల్లోనూ గుర్తుండిపోయే పాత్రలు చేశారు. ఇటీవల విడుదలైన మహేశ్‌బాబు ‘సరిలేరు నీకెవ్వరు’ చిత్రం ఆయన చివరి రిలీజ్.

**నాటకాన్ని వదలలేదు**

సినిమాల్లో బిజీ నటుడిగా ఉన్నప్పటికీ జేపీ నాటకాన్ని వదలలేదు. వీలున్నప్పుడల్లా నాటకాలు వేస్తూనే ఉన్నారు. నాటకాల్ని బతికించాలని నాటకాలు వేస్తూనే ఉన్నారు. జేపీకి బాగా పేరు తెచ్చిన నాటకాల్లో ‘అలెగ్జాండర్’ ఒకటి. ఆ నాటకంలో సుమారు వంద నిమిషాలు ఏకపాత్రాభినయంతో ప్రేక్షకుల్ని కట్టిపడేశారు జేపీ. నాటకం క్లైమాక్స్‌లో జేపీ పాత్రకు గుండెపోటు వస్తుంది. ఆ సీన్ చేస్తుంటే, ప్రేక్షకుల్లో ఒకరు నిజంగా గుండెపోటు వచ్చిందేమో అనుకొని అరిచేశారట. అది ఎప్పటికీ గుర్తుండిపోయే జ్ఞాపకం అని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు జేపీ. ఈ నాటకాన్ని వందసార్లు ప్రదర్శించాలనుకున్నారు. కానీ 66సార్లు మాత్రమే వేయగలిగారు. ఈ నాటకాన్ని సినిమాలానూ మలిచారు. తీరా విడుదల సమయానికి లాక్‌డౌన్ పడిరది. జీవితం అనే వేదిక మీద ఆయనకు నిజంగానే గుండెపోటు వచ్చింది. జేపీ మరణం పరిశ్రమకే కాదు నాటకానికీ తీరని లోటు. అయితే జేపీ భౌతికంగా మాత్రమే దూరమయ్యారు. తాను చేసిన పాత్రల ద్వారా ప్రకాశిస్తూనే ఉంటారు. సినిమా ఉన్నంతవరకూ జయ‘ప్రకాశం’ ఉంటుంది.

# ముద్దాడ భాస్కరరావు ఆశీస్సులు పొందిన వంశీ చక్రధర్



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):–** శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, పైరిగాం గ్రామానికి చెందిన ఆధ్యాత్మిక వేత్త శ్రీ ముద్దాధ భాస్కరరావు శ్రీ రామ నామమును కోటి సార్లు రాసి వినుతికెక్కినారు. ఇప్పటికే మూడు స్థూపాలు పూర్తి చేసియున్నారు. అదే విధంగా అయ్యప్ప మాల ధారణ ధరించిన వారికి ఉచితంగా పూజా సామాగ్రి పంపిణీ చేస్తుంటారు. తనను సందర్శించే భక్తులకు రామ కోటి ప్రాముఖ్యతను వివరిస్తుంటారు.

ఇటీవల విశాఖ సమాచారమ్ దినపత్రిక సీఈఓ వంశీ చక్రధర్ , లోకేష్ లు స్వామి వారిని కలసి ఆశీస్సులు తీసుకొన్నారు.

## సహకార సంఘాలా పురోగతి కోసం అంతర్జాతీయ సహకార వారోత్సవాలు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):–** జిల్లా లో సహకార సంఘాలా పురోగతి కోసం అంతర్జాతీయ సహకార వారోత్సవాలు ఏప్రిల్ 23 న ఐటీడీఏ చింతూరు నందు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ప్రారంభించారు. ఇందులో భాగంగా జిల్లా సహకారు వారి కార్యాలయం నందు జిల్లా సహకార అధికారి వారి ఆధ్వర్యంలో జిల్లాలో గల 22 పి ఎ సి ఎస్ ల సీఈఓ లు మరియు సహకార శాఖ సిబ్బందితో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ కంప్యూటర్ రైజేషన్ ఆఫ్ పి ఏ సి ఎస్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి సహకార సంఘాలు వారి యొక్క బిజినెస్ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేసుకుని లాభాలతో అభివృద్ధి బాట పట్టాలని తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సహకార కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, రిటైర్డ్ డిప్యూటీ రిజిస్టర్ ఉమామహేశ్వర తదితరులు పాల్గొన్నారు.




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com